www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
మంగళవారం 11 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 254 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



## చిలుకూరి ఆలయ అర్చకుడికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10:
రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి ఘటన కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా 2 లో..

## కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

- ఘనంగా స్వాగతించిన సిఎం యోగి, గవర్నర్ ఆనందీబెన్
- త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన ద్రౌపది



ప్రయాగరాజ్, ఫిబ్రవరి10 ( వెలుతురు):
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరిన ముర్ము.. 10 గంటలకు ప్రయాగ్‌రాజ్‌కు 2 లో..

## ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా

- తక్కువ ధరకే ఇసుక దక్కేలా చర్యలు
- ఇసుక రీచ్‌లపై నిఘా పెంచాలి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి10( వెలుతురు):
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన ఆయన.. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై తెలంగాణ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలి. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఇసుక రవాణా పర్యవేక్షణకు 2 లో..



## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి ని కలిసిన మాలి కుల ప్రతినిధులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10:
పూలే దంపతుల వారసత్వం కలిగిన మాలి కులస్తులు సోమవారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిశారు ఉమ్మడి రాష్ట్రంలో మాలి కులస్తులు 2 లో..

## పరీక్షలే సర్వస్వం కాదు.. మనం రోబోలం కూడా కాదు

- పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి
- బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి
- తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు
- పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10( వెలుతురు):
తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ



పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు 2 లో..

## తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

- అధికారంలోకి వచ్చాక రైతులు సహా అందరికీ మోసం
- రైతలు భూములు గుంజుకోవడమే రేవంత్‌కు తెలుసు
- బిఆర్ఎస్ రైతు నిరసన సభలో కెటిఆర్ విమర్శలు

2 లో..

నారాయణపేట,ఫిబ్రవరి10( వెలుతురు):
తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్‌లో భారాస రైతు నిరసన దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల



## రంగరాజన్‌కు సిఎం రేవంత్ పరామర్శ

- దాడికి పాల్పడ్డ వారిపై చర్యలకు ఆదేశం
- ప్రధాన నిందితుడు సహా ఆరుగురి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డిసిపి శ్రీనివాస్



2 లో..

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఓటు అడిగే హక్కే లేదు

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో కొండా సురేఖ
- మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు, పొన్నం, జూపల్లితో ర్యాలీలో పాల్గొన మంత్రి

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10:
మెదక్–కరీంనగర్–ఆదిలాబాద్–నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. కరీంనగర్




గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో సోమవారం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావుజిల్లాఎమ్మెల్యేలు.ఎమ్మెల్సీలు. మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, జీవన్ రెడ్డితో పాటు ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గతంలో జీవన్ రెడ్డిని గెలిస్తే పట్టభద్రుల గొంతుకగా నిలిచారని గుర్తు చేశారు. ప్రస్తుతం తమ అభ్యర్థి నరేందర్ రెడ్డి 2 లో..

## పూజారి రంగరాజన్‌పై దాడి అమానుషం

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండన



2 లో..

## ఎన్నికలకు ముందు కూతలు అధికారంలోకి రాగానే కోతలు

- అన్నివర్గాలను మోసం చేసిన రేవంత్ : హరీష్ రావు

హైదరాబాద్,ఫిబ్రవరి10( వెలుతురు):
తెలంగాణలో ఏ వర్గాన్ని కదిలించినా కళ్లల్లో కన్నీళ్లే కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే 2 లో..

## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

- నూతన టూరిజం పాలసీలో పొందు పర్చండి
- అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం

హైదరాబాద్,ఫిబ్రవరి10( వెలుతురు) :
రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలను,



2 లో..

## విజయవాడ పశ్చిమ బైపాస్‌కు వంగవీటి రంగా పేరు

- సిఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ

2 లో..

## స్వర్ణాంధ్ర విజన్-2047 లో భాగస్వాములు కావాలి

- గత ప్రభుత్వ అక్రమాల్లో విచారణకు సహకరించాలి
- ఒక్కరైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదన్నదే లక్ష్యం
- హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాల
- అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి
- చిన్నతరహా పరిశ్రమలకు అధికంగా రుణాలు అందించాలి
- బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి10( వెలుతురు):
స్వర్ణాంధ్ర విజన్–2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ఎస్–ఎల్‌బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు సంస్థలకు సహకరించాలన్నారు. ఈ



సందర్భంగా సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయి. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలని అన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదు. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసింది. గత ప్రభుత్వ ఆక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి. పీఎం సూర్యఘర్ కింద ఏడాదిలో 20లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం' అన్నారు. ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, అందుకు 10 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి మహాకుంభమేళా ప్రాంతానికి చేరుకున్నారు. త్రివేణీ సంగమ ప్రాంతంలో పడవలో విహరించారు. ఈ సందర్భంగా సంగమం వద్ద వలస పక్షులకు ఆహారం అందించారు. అనంతరం గంగా, యమునా, సర్వసతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు. రాష్ట్రపతి ప్రయాగ్‌రాజ్‌లో ఎనిమిది గంటలకు పైగా ఉండనున్నారు. బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. అదేవిధంగా కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి న్యూఢిల్లీకి బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. జనవరి 13న పుష్య పౌర్ణమి సందర్భంగా మహాకుంభ్ మేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుంది. ఇప్పటివరకూ 42 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్రస్నానాలు ఆచరించారు. కాగా, ఈ నెల 5న ప్రధాని మోదీ కూడా కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించారు. గంగానదికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. 90 నిమిషాల పాటు ఆయన మహాకుంభమేళాలో గడిపారు.

### ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా

ప్రత్యేక అధికారులను నియమించాలి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలి. అన్ని రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ వేయాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలి‘ అని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో సొంత స్థలాలు ఉన్నవారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున సాయం చేస్తున్న విషయం తెలిసిందే.

### చిలుకూరి ఆలయ అర్చకుడికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్

రంగరాజన్ కు సోమవారం నాడు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్ కాల్లో పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘటన గురించి వివరాలను బండి ఆరా తీయడమే కాకుండా రంగరాజన్ ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. రంగరాజన్ కు ఎలప్పుడు అండగా ఉంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా రంగరాజన్ కు హామీ ఇచ్చారు.

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి ని కలిసిన మాలి కుల ప్రతినిధులు

ఎస్టీలుగా ఉండగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీసీల జాబితాలో చేర్చడంతో అన్ని రంగాల్లో వెనుకబడిపోయామని వారు విజ్ఞప్తి చేశారు. 2008లో వైయస్సార్ సీఎం గా ఉన్నప్పుడు జ్యోతిబాపూలే జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహించారని, ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ గా పేరు మార్చి ప్రజాపాలనను అందించడం శుభ పరిణామని భట్టి తెలిపారు. మాలి కులస్తులకు ఎస్టీ హెూదా కల్పించాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలి కులస్తులకు టికెట్లు కేటాయించాలని, హైదరాబాదులో మాలి ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించాలని కోరారు. మలి కుల సమస్యలు పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పటేల్, ప్రధాన కార్యదర్శి షిండే తదితరులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## రంగరాజన్‌కు సిఎం రేవంత్ పరామర్శ

**హైదరాబాద్,ఫిబ్రవరి10( వెలుతురు):**

మొయినాబాద్ మండలం చిలుకూరు శ్రీబాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రంగరాజన్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. ఆ దాడికి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు రంగరాజన్‌ను ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. ఈ దాడి ఘటనను బీఆర్ఎస్ నేతలు ఖండించారు. మరోవైపు.. చిలుకూరు శ్రీబాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడికి సంబంధించిన అంశాలను రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో వివరించారు. ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవరెడ్డిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు, తన సంస్థలో హిందువులను చేర్పించాలంటూ రంగరాజన్‌పై రామరాజ్యం సంస్థ దాడి చేసిందని తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ‘ఈ ఉదయం ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాం. నిందితులు ఖమ్మం, నిజామాబాద్‌కు చెందినవారు. ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని కూడా అదుపులోకి తీసుకున్నాం. తమకు ఆర్థికంగా సాయం చేయాలని, రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించాలని రంగరాజన్‌ను డిమాండ్ చేశారు. అందుకు నిరాకరించడంతో ఆయనపై దాడి చేశారని డీసీపీ వివరించారు. ‘2022లో వీరరాఘవరెడ్డి ’రామరాజ్యం’ను స్థాపించాడు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేశాడు. రామరాజ్యంలో చేరితే రూ.20వేలు జీతం ఇస్తానని చెప్పాడు. తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించాడు.రామరాజ్యంలో చేరిన వారిని యూనిఫామ్ కుట్టించుకోమన్నాడు. ఈ నెల 6న అందరూ యాప్రాల్‌లో కలిశారు. రామరాజ్యం బ్యానర్‌తో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. వాటితో సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఈ నెల 7న మూడు వాహనాల్లో వీరరాఘవరెడ్డి అనుచరులు 25మంది నల్ల దుస్తుల్లో చిలుకూరు వచ్చి రంగరాజన్‌పై దాడి చేశాడు. ప్రస్తుతం మణికొండలో ఉంటున్న వీరరాఘవరెడ్డి స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం కొప్పవరం‘ అని డీసీపీ తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఓటు అడిగే హక్కే లేదు

కూడా అదే మాదిరిగా పని చేస్తారని భరోసానిచ్చారు. నరేందర్ రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల కోసం కృషి చేస్తారని హామీనిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థలో చాలా మార్పులు తీసుకువచ్చామని సురేఖ విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, వచ్చే సంవత్సరం 2 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. గత పదేళ్లలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ఏడాది పాలనలో జరిగిందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తాము అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్ , రైతు భరోసా, రైతు రుణ మాఫీ 500 గ్యాస్ సిలిండర్ ను అమలు చేశామని చెప్పారు. పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.

## సాగునీటి కోసం రైతుల ఆందోళన

**సూర్యాపేట,ఫిబ్రవరి10( వెలుతురు):**

ఎస్సారెస్పీ కాల్వ ద్వారా సాగునీటిని అందించాలని ఆందోళనకు దిగారు రైతులు. కాలువ ద్వారా సరిపడా సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని.. డిమాండ్ కు సరిపడ సాగునీటిని అందించి రైతులను ఆదుకోవాలని.. రైతులు సూర్యాపేట జిల్లా ఇరిగేషన్ సీఈ కార్యాలయాన్ని ముట్టడించారు. మోతే, చివ్వెంల, నడిగూడెం.. మండలాలకు చెందిన రైతులు భారీ ఎత్తున తరలిరావడంతో సీఈ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది.. యాసంగి పంటకు సాగునీరు ఇవ్వలేమని ఎడ్యుకేషన్ అధికారులు ముందే చెప్పి ఉంటే పంట సాగు చేసే వాళ్ళము కాదని రైతులు వాపోయారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యాన్ని రైతులు ఎండగట్టారు. ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్షల రూపాయలు రైతులు నష్టపోయారని రైతులు మండిపడుతున్నారు.

# పరీక్షలే సర్వస్వం కాదు.. మనం రోబోలం కూడా కాదు

సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. ‘ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి‘ అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. ’సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు’ అని ప్రధాని గుర్తుచేశారు. ‘సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌కు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి‘ అని సలహా ఇచ్చారు. ‘స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండని అన్నారు. కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంన్షా ప్రధాని మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. ‘నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా‘ అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. ’నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి’ అని చెప్పారు. ‘నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు. మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశం.

# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

(మొదటి పేజీ తరువాయి..)

అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచేయడం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా వచ్చాయా?’ అని ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమిషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, ’రేషం లేని వ్యక్తి కాబట్టి, ఆయన తుడిచేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రాన్ని ’దుర్యోధనుడు’గా అభివర్ణిస్తూ, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో ఎనుముల అన్నదమ్ములు, అల్లుడు, అదానీ కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు. లగచర్ల పచ్చని పంట భూములపై పలువురు చేసిన వ్యాఖ్యలపై 40 మంది రైతులను జైలుకు పంపడం వంటి అంశాలను ప్రస్తావించారు. కొడంగల్ రేవంత్ అయ్య, తాత జాగీరు కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# ఎన్నికలకు ముందు కూతలు

హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు బోనస్ అన్న మాట బోగస్ అని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన ఆర్ఎంపీ, పీఎంపీల ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూతలు.. ఎన్నికలయ్యాక కోతలని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కోతల సర్కార్ అని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రైతులకు రూ. 432 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. 48 గంటల్లో క్లియర్ చేస్తామని ఉత్తమ్ చెప్పారని, ఉత్తమ్ కుమార్ మాటలు.. ఉత్తర కుమార ప్రగల్భాలేనని మండిపడ్డారు. సన్న వడ్లకు బోనస్ విషయంలో రైతుల్ని దగా చేశారని తెలియజేశారు. పంటలకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వడం లేదని బాధను వ్యక్తం చేశారు. రైతుల్ని ఈ ప్రభుత్వం మోసం చేస్తోందని, కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలని ప్రజలు చూస్తున్నారని హరీష్ రావు స్పష్టం చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. ప్రజలు హామీలు నమ్మడం లేదని బాండ్ పేపర్ల మీద రాసిచ్చిన్రు.. రాహుల్ గాంధీని తీసుకు వచ్చి హామిలిప్పించారన్నారు. సోనియా గాంధీతో లెటర్లు రాయించారని.. ఇప్పుడు హామీలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. 11సార్లు ఢిల్లీ పోయినా రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ దొరకని పరిస్థితి నెలకొందన్నారు. పోతున్నడు వస్తున్నడు కానీ.. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ రేవంత్‌కు లేదన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ స్పందించి ఆర్ఎంపీ, పీఎంపీలకు సహా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాడులు లేవు, కేసులు లేవని హరీశ్‌రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఏ రాత్రి ఎవరు వస్తరో.. ఎట్ల అరెస్టులు చేస్తరో తెలయని పరిస్థితి ఉందన్నారు. ఆర్ఎంపీలను పోలీసులను పెట్టి వేధిస్తున్నారని.. ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారని.. కేసులు పెట్టి బతుకు దెరువు లేకుండా చేస్తున్నారన్నారు. ఆర్ఎంపీలను రోడ్ల మీదకు తెచ్చారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య మంత్రి తక్షణం స్పందించి ఆర్ఎంపీలపై కేసులు పెట్టకుండా చూడాలని, ఎన్నికల హామీలో చెప్పినట్లు ట్రైనింగ్ ఇప్పించాలని, సర్టిఫికెట్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో శిక్షణ ఇప్పించే ప్రయత్నం చేస్తే.. కొందరు స్టేలు తెచ్చారన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు కూడా ట్రైనింగ్ స్టార్ట్ చేసే ప్రయత్నం చేస్తే, స్టేలు తెచ్చారన్నారు. స్టేలు తెచ్చినా మేం మీ బతుకు దెరువు ఎక్కడా ఆపలేదన్నారు. ఆర్ఎంపీలు, ఎంపీలపై కేసులు పెట్టలేదని.. పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక అందరి బతుకులు రోడ్డున పడ్డాయని హరీశ్‌రావు ఆరోపించారు. గీత కార్మికుల పొట్ట కొడుతున్నరు. అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్లు, చివరకు బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. మొదటి హామీ మహాలక్ష్మి, చివరి హామీ పింఛన్లు దిక్కు లేదని.. రైతు రుణమాఫీ మీద ఏ ఊర్లకైనా పోదాం చర్చిద్దామన్నారు. ఇవ్వాల్సింది రూ.45వేల కోట్లు అని.. ఇస్తానన్నది 31 అని.. ఇచ్చినా అని చెబుతున్నది 21.. ఇచ్చింది రూ.15-రూ.16వేల కోట్లు మాత్రమేనన్నారు. రుణమాఫీ ఓ మోసమని.. రూ.15-16వేల కోట్లు ఎట్ల ఇచ్చిండంటే.. వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టి రూ.8 వేల కోట్లు, రుణమాఫీకి ఇచ్చిండని మండిపడ్డా రు. రెండు నెలల పింఛన్ 2వేల కోట్లు ఎగ్గొట్టి, రుణమాపీకి ఇచ్చిండని.. కేసీఆర్ ఇచ్చే బతుకమ్మ, రంజాన్, క్రిస్టమస్ చీరెలు వెయ్యి కోట్లు ఎగ్గొట్టి, రుణమాఫీకి మలిపిండన్నారు. కేసీఆర్ ఇచ్చే న్యూట్రీషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు బంద్ పెట్టిండని.. అందులో రెండు వేల కోట్లు.. పిల్లల ఫీజు రియింబర్స్‌మెంట్ కూడా ఎగ్గొట్టిండు. రూ.2500 కోట్లు రుణమాఫీల కలిపిండని విమర్శించారు. ఇట్ల కోతలు కోసిండు రుణమాఫీలో కలిపిండంటూ హరీశ్‌రావు మండిపడ్డారు.

## విజయవాడ పశ్చిమ బైపాస్‌కు వంగవీటి రంగా పేరు

**విజయవాడ,ఫిబ్రవరి10( వెలుతురు):**

కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా నగర ప్రజలకు చేసిన సేవలకు గుర్తుగా విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి ఆయన పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. ఈ రహదారికి ఆయన పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తాము కోరుతున్నామన్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును ఆమె కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సోమవారం లేఖ రాశారు. వంగవీటి మోహన్ రంగా ప్రజలకు చేసిన సేవలు అనిర్వచనీయమని వైఎస్ షర్మిల అభివర్ణించారు. సామాజిక న్యాయంపై దృష్టి సారించి.. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన వాదించారని ఆమె పేర్కొన్నారు. భూమి లేని వారికి భూ పంపిణీ చేసి.. ప్రజల గుండెల్లో రంగా చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అని వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి ’వంగవీటి మోహన రంగా బైపాస్ జాతీయ రహదారిగా పేరు పెట్టాలన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపాలంటూ సీఎం చంద్రబాబును రాసిన లేఖలో ఆమెను కోరారు. గుంటూరు జిల్లా కాజా టోల్ గేట్ నుంచి గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి వరకు..ఈ జాతీయ రహదారిని నిర్మించారన్నారు. సుమారు 47.8 కిలోమీటర్ల మేర దూరమున్న ఈ విజయవాడ పశ్చిమ జాతీయ బైపాస్ రహదారి పూర్తి కావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ ఆరు వరుసల జాతీయ రహదారి కారణంగా విజయవాడ వాసులకు ట్రాఫిక్ కష్టాలు కొంత మేర గ్గటెక్కుతాయని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అయిన తర్వాత..అటు గుంటూరు నుంచి విజయవాడ వరకు భారీగా ట్రాఫిక్ ఏర్పడుతోంది. అదీకాక కోల్‌కతా, చెన్నై జాతీయ రహదారి కూడా కావడంతో.. భారీ వాహనాలు సైతం విజయవాడ మహానగరం మీదగా వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.లాంటి వేళ.. గుంటూరు జిల్లాలోని మంగళగిరి సమీపంలోని కాజా నుంచి గన్నవరం సమీపంలోని పెద్ద అవుటుపల్లి వరకు ఆరు లైన్లతో జాతీయ రహదారిని నిర్మించారు. దీని వల్ల విజయవాడ మహానగరంలో ట్రాఫిక్ సమస్య దాదాపుగా కనుమరుగుకా నుంది. ఇక ఈ జాతీయ రహదారి మరికొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుంది. అలాంటి సమయం లో.. ఈ రహదారికి వంగవీటి మోహన్ రంగా పేరు పెట్టాలని సీఎం చంద్రబాబుకు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

## పూజారి రంగరాజన్‌పై దాడి ఆమానుషం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10( వెలుతురు):**

చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడి.. జరిగిన దాడిని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగ రాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. వారు ఉన్నతస్థాయి పదవులను త్యజించి సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారని ఆయన కొనియాడారు. అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం, బాధాకరం, దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దౌర్జన్య చర్యలకు, బెదిరింపులకు, భౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదని ఆయన అన్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సనాతన ధర్మంపై జరిగిన దాడిగా భావించాలని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా.. యువతకు, విద్యార్థులకు ఆధ్యాత్మిక దిశానిర్దేశర చేస్తున్న రంగరాజన్.. దేవాలయాలను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విషయంలో, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడే విషయంలో ముందువరసలో ఉన్నారన్నారు. దీన్ని సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు. సంబంధిత అధికార యంత్రాంగం ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నానని ఆయన వెల్లడించారు. భారతీయ జనతాపార్టీ రంగరాజన్‌కి అన్నిరకాలుగా అండగా నిలబడుతుందని ఆయన భరోసా కల్పించారు. అయితే.. ఇదిలా ఉంటే.. చిలుకూరు బాలాజీ దేవాలయంకి బీజేపీ బృందం వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పలువురు బీజేపీ నేతలు రంగరాజన్‌ను పరామర్శించనున్నారు.

## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

వారసత్వ కట్టడాలను, గుర్తించి ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీలో పొందు పరుచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, హెల్త్ టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకుల సంఖ్యను భారీ ఎత్తున ఆకర్షించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారంఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు చారిత్రక కట్టడాల సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో సందర్శించేందుకు స్కై వాక్ లాంటి ప్రాజెక్టును చేపట్టాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. తర రాష్ట్రాలలో అమలులో ఉన్న వివిధ టూరిజం పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రానికి సరిపడ నూతన టూరిజం పాలసీ-2025 ను యువజన, పర్యాటక శాఖ అధికారులు సిద్ధం చేశారు. నూతన పాలసీపై సి.ఎస్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు ఎస్.సంగీత, చంద్రశేఖర్‌రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ప్రకాష్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 14 న మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ రచించిన "విజయ తెలంగాణ " పుస్తక ఆవిష్కరణ

## - వీరేందర్ గౌడ్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10:**

హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని జల విహార్ లో ఈ నెల 14వ తేదీ సాయంత్రం 4 గంటలకుఉమ్మడి రాష్ట్రమాజీ హెూమ్ శాఖ మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ రచించిన "విజయ తెలంగాణ " పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ను నిర్వహింస్తున్నట్లుగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ తెలిపారు, ఇందులో భాగంగానే సోమ వారం నాడు వీరేందర్ గౌడ్ బిజెపి పార్టీ రాజ్య సభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ ను కలిసి ఆహ్వానించారు, కాగా మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ తన పుస్తక రచనలో తెలంగాణ రాష్ట్ర సాధనలో చారిత్రక వాస్తవాలు మరియు వారి అనుభవాలను కలగలిపి రచించిన "విజయ తెలంగాణ" పుస్తకం ను రచించాడు,ఆ పుస్తకం విష్కరణ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా బిజెపి ఓబిసి మోర్చ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్ ను వీరేందర్ గౌడ్ ఆహ్వానించారు, అలాగే ఈనెల 14 న జరిగే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యలను ఆహ్వానించి పుస్తకాన్ని విడుదల చేయనున్నట్లుగా వీరేందర్ గౌడ్ తెలిపారు,



**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిని సోమవారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ TGTCFC మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్**

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 10:

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలి...

## - మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



**కూకట్ పల్లి ఫిబ్రవరి 10 వెలుతురు:**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండల చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రైతు మహా ధర్నాకి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి సోమవారం మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో జరిగిన రైతు మహాధర్నాలో రైతులను చూస్తుంటే కొడంగల్ నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి పీఠం ఎక్కి నేడు తన నియోజకవర్గం ప్రజలకే ఇచ్చిన వాగ్దానాలు రైతు బంధు, రైతు రుణమాఫీ, రైతు బీమా, లాంటి పథకాలు ఏమి ఇవ్వలేదని రాష్ట్ర ప్రజలకు ఇంకా ఏమిస్తారని ప్రశ్నించారు. ఇకనైనా కక్షపూరిత రాజకీయాలను వదిలిపెట్టి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సతీష్ రావు, వెముల ఆంజనేయులు, పర్వత సతీష్ కుమార్, పల్లపు బాబు, గౌని శ్రీనివాస్ సాగర్, సిల్వర్ మనీష్, జగదీష్, రాము, భాస్కర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు

- **సిఎం రేవంత్‌కు మందకృష్ణ లేఖ**



**హైదరాబాద్,ఫిబ్రవరి10( వెలుతురు):**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు ఉన్నాయన్నారు. లోపాల వల్ల కొన్ని కులాల హక్కులు ప్రమాదంలో పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నివేదికపై చర్చించి సూచనలు ఇచ్చేందుకు సీఎంను కలవాలనుకుంటున్నట్లు లేఖలో తెలిపారు. సాధ్యమైనంత త్వరలో సీఎం విలువైన సమయాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.





# ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళా లో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10:**

సోమవారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో పాల్గొని బ్రహ్మ ముహూర్తంలో షాహీ పుణ్యస్నానం ఆచరించారు, ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజా ప్రభుత్వానికి నిరుపేదల సంక్షేమం కోసం పాటుపడేందుకు మరింత శక్తిని ప్రసాదించాలని ఆ దేవదేవుడిని కోరుకున్నట్లుగా తెలిపారు, తెలంగాణ రాష్ట్రం లో అభివృద్ధి పనులు చేస్తున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు, ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు, అలాగే రాష్ట్ర ప్రజలు అన్ని విధాలుగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నారని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పక్ష పార్టీల నాయకులు చేసుతున్న ఆరోపణలను ప్రజలు నమ్మడం లేదన్నారు, ప్రజల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మంత్రి వెంకట్ రెడ్డి తెలిపారు,

## వేవ్స్ 2025లో భాగంగా క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ సీజన్-1లో

# విద్యను గేమింగ్‌తో సమన్వయం చేసే కార్యక్రమాలు

- **మీ నగరం గురించి బాగా తెలుసా? రండి- సిటీ క్వెస్ట్: షేడ్స్ ఆఫ్ భారత్ గేమ్ లో పాల్గొని భారతీయ నగరాలు, వాటి విజయాలు సవాళ్ల గురించి మీ పరిజ్ఞానం ప్రదర్శించి వేవ్స్ 2025 లో గుర్తింపు పొందండి**
- **'సిటీ క్వెస్ట్: షేడ్స్ ఆఫ్ భారత్' గేమ్‌లో నగరాల ప్రత్యేక కార్డులతో పోటీ పడుతూ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన పెంపొందించుకోండి.**
- **మీ ప్రాంతంపై గర్వాన్ని వ్యక్తం చేయండి. ఈ గేమ్‌లో, 56 భారతీయ నగరాల సామర్థ్యాలు, సుస్థిరత పనితీరును ప్రపంచ స్థాయిలో అన్వేషించండి.**
- **ఇన్నోవేటివ్ గేమింగ్ తో సుస్థిర అభివృద్ధి**
- **ఐఐటీ బాంబే ఈ-సమ్మిట్ 2025 లో ఎస్డీజీ కార్యాచరణను ఆవిష్కరించి యువతను ఆకట్టుకున్న 'సిటీ క్వెస్ట్-షేడ్స్ ఆఫ్ భారత్'**




**వెలుతురు 10 ఫిబ్రవరి 2025 పిఐబీ ఢిల్లీ:**

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ( ఎస్డీజీ) పై మీ నగర పురోగతిపై మీకు లోతైన అవగాహన ఉంటే, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం సిద్దంగా ఉంది. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్)- 2025 నగర సుస్థిరత ప్రయత్నాలు, సవాళ్లు, విజయాలను అర్థం చేసుకున్న వ్యక్తులకు ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోంది.

'సిటీ క్వెస్ట్: షేడ్స్ ఆఫ్ భారత్' అనేది సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ( ఎస్డీజీ) దృక్కోణంలో పట్టణ అభివృద్ధి ప్రమాణాలను గేమ్ రూపంలో అందించే వినూత్న విద్యా గేమ్. ఇది వేవ్స్ 2025లో భాగంగా జరుగుతున్న క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్‌లో ఒక ముఖ్యమైన భాగం. ఈ గేమ్ ను 56 భారతీయ నగరాల సామర్థ్యాలు, సవాళ్లను అన్వేషిస్తూ, చిన్ననాటి ట్రంప్ కార్డ్ గేమ్ ఆనందాన్ని పునరుద్ధరించడానికి రూపొందించారు.

స్థిరమైన భవిష్యత్తు వైపు గణనీయమైన అడుగులు వేస్తున్న నగరాల ఘనతను ప్రదర్శించడానికి ఈ వేదిక అవకాశాన్ని అందిస్తుంది. సుస్థిర నగర ఛాంపియన్ గా నిలబడండి. మీ నగరం ఎస్ డిజి ప్రయాణం గురించి మీ విజ్ఞానాన్ని ప్రదర్శించే అవకాశాన్ని పొందండి, విజేతలను మే 1 నుండి 4, 2025 వరకు ముంబైలోని వేవ్స్ 2025 లో సన్మానించనున్నారు.

గేమ్ గురించి

'సిటీ క్వెస్ట్' గేమ్‌లో ఆటగాళ్లు సింగిల్-ప్లేయర్ ఫార్మాట్‌లో కంప్యూటర్ ప్రత్యర్థితో పోటీ పడతారు, ఇందులో నగరాల కార్డుల డెక్ ను ఉపయోగిస్తారు. ప్రతి కార్డు ఆరు ప్రామాణికాలను కలిగి ఉంటుంది, ఇవి ఆకలి సూచిక, మంచి ఆరోగ్యం, శ్రేయస్సు, లింగ సమానత్వం వంటి వివిధ గణాంకాల ఆధారంగా నగరాల అభివృద్ధిని పోల్చడానికి సహాయపడతాయి. ఈ గేమ్ నీతి ఆయోగ్ అర్బన్ ఇండెక్స్ (2021) ను ఉపయోగించి 56 నగరాల్లో 15 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ట్రాక్ చేస్తుంది ఇంకా టాప్ 6 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ఉపయోగిస్తుంది.

ఇంటరాక్టివ్ గేమ్ ప్లే ద్వారా, ఇది 56 భారతీయ నగరాల అభివృద్ధి సవాళ్లు, విజయాలపై సుస్థిర అభ్యాసాల ప్రభావాన్ని గుర్తించేలా ఆటగాళ్లకు అవగాహన కల్పిస్తుంది.

'సిటీ క్వెస్ట్' గేమ్‌లో ప్రతి నగరానికి సంబంధించిన సమాచారాన్ని అన్వేషించేటప్పుడు, ఆటగాళ్లు వ్యక్తిగత, సమూహ చర్యలు భారతదేశ సుస్థిరత పనితీరు గ్లోబల్ స్థాయిలో ఎంత ప్రభావితం చేస్తుందనే దానిపై అవగాహన పొందుతారు.


'సిటీ క్వెస్ట్: షేడ్స్ ఆఫ్ భారత్' గేమ్‌లో అన్ని వయస్సుల వ్యక్తులు పాల్గొనవచ్చు. ఈ గేమ్ చిన్ననాటి కార్డ్ గేమ్‌ల సంతోషాన్ని గుర్తుకుతెస్తూ, , భారతదేశంలోని 56 నగరాల గురించి కొత్త కోణంలో తెలుసుకునే అవకాశం ఇస్తుంది. గేమ్‌లో పాల్గొనడం ద్వారా, ఆటగాళ్లు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో చేసిన తమ నగరాల ప్రగతిని తెలుసుకోవచ్చు. గేమ్‌లో జాతీయ,నగర-నిర్దిష్ట లీడర్‌బోర్డులు ఉన్నాయి, ఇవి ఆటగాళ్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహిస్తాయి. అంతేకాక, ఆటగాళ్లు తాము ఉండే నగరం నుంచి సైన్ అప్ చేయవచ్చు, ఇది సామాజిక భావనను, తన ప్రాంతం పట్ల గర్వభావాన్ని పెంపొందిస్తుంది.

# హిందూ ధర్మం ఎన్నో నదులను తనలో కలుపుకునే మహాసముద్రం వంటిది

- **తెలంగాణలో రామ రాజ్యం పేరుతో రావణ రాజ్యం చేస్తామంటే తీవ్ర చర్యలు**
- **ఎంతో ప్రాచీనమైన హిందూ ధర్మాన్ని ఆచరించే ప్రజల్లో ఎవరి నమ్మకాలు వారివి**
- **జీవిత పర్యంతం ధర్మానికే కట్టుబడి జీవించిన శ్రీ రాముని జీవన విధానానికి ఈ చర్యలు విరుద్ధం**
- **దుండగుల దాడిలో గాయపడి నిర్వేదంలో వున్న చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్ ను పరామర్శించిన మంత్రి కొండా సురేఖ**
- **రంగరాజన్ పై దాడికి పాల్పడిన వారి పై చట్ట పరంగా తీవ్ర చర్యలకు ఆదేశం**
- **ఇలాంటి ఘటన పట్ల తెలంగాణ సమాజం శాఖలుగా చీలిపోయి భావోద్వేగాలకు లోను కాకుండా సంయమనం పాటించాలని పిలుపు**

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 10:





హిందూధర్మం ఎన్నో నదులను తనలో కలుపుకునే మహాసముద్రం వంటిదని, అదే హిందూ ధర్మం గొప్పతనమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. రామరాజ్యం పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అశాంతిని సృష్టిస్తూ రావణ రాజ్యం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని మంత్రి స్పష్టం చేశారు. కొందరు దుండగుల దాడిలో గాయపడి తీవ్ర విచారంలో వున్న చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్ తో పాటు వారి తండ్రి సౌందర రాజన్ ను మంత్రి సురేఖ వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి




అశాంతికి గురిచేసే చర్యలను ఉక్కుపాదంతో అణచివేస్తామని తేల్చి చెప్పారు. ఎంతో ప్రాచీనమైన హిందూ ధర్మంలో ఎవరి నమ్మకాలు వారివని, తమ నమ్మకాలను ఇతరుల పై రుద్దడం వారి స్వేచ్ఛను హరించడమేనని మంత్రి అన్నారు. తన జీవిత

అన్నివేళలా అండగా వుంటుందని మంత్రి వారి కుటుంబానికి భరోసానిచ్చారు. సీఎస్ రంగరాజన్ పై జరిగిన దాడిని మంత్రి సురేఖ తీవ్రంగా ఖండించారు. సంఘవ్యతిరేక శక్తులు తమ స్వప్రయోజనాల కోసం రాముని పేరుతో రాజకీయాలు చేస్తూ, ప్రశాంతంగా సాగుతున్న తెలంగాణ సమాజాన్ని పర్యంతం ధర్మానికే కట్టుబడి జీవించిన శ్రీరాముని పేరుతో హింసకు పాల్పడటం విచారకరమని అన్నారు. ఈ దాడికి కారకులైన వారిని చట్టబద్ధంగా శిక్షిస్తామని తేల్చి చెప్పారు. భవిష్యత్ లో ఇలాంటి చర్యలకు పాల్పడితే తీవ్ర చర్యలుంటాయని మంత్రి సురేఖ హెచ్చరించారు.



# మల్ రెడ్డి రామ్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 10:**

మల్ రెడ్డి రామ్ రెడ్డి గారికి సోమవారం రోజున తన జన్మదిన సందర్భంగా కర్మన్ ఘాట్ ధ్యాన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం తీసుకొని అక్కడి నుండి నేరుగా చైతన్యపురి పార్టీ ఆఫీస్ చేరుకుని గిరిజన సంస్కృతి పద్ధతి ప్రకారం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెగా త్ మెగావత్ గణేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం గిరిజన నృత్యం చేయించి అన్నగారికి ఘనంగా గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ గణేష్ రెడ్డి రామకృష్ణారెడ్డి తోకటి కిరణ్, కారుకొండ శివ, చందు నాయక్, యాదమ్మ అనిత ఎల్బీనగర్ నియోజకవర్గ స్థానిక లీడర్లు కార్పొరేటర్లు మహిళా నాయకురాలు యువ నాయకులు ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ మైనారిటీ సెల్ మహిళా విభాగం ప్రజాపతినిధులు అందరూ విచ్చేసి అన్నగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## సంపాదకీయం..

# మోడీకి కలిసి వస్తున్న విఫల ప్రతిపక్షం !

బాధ్యతలేని ప్రతిపక్షాల కారణంగా మోడీ ప్రభుత్వానికి చెక్ పెట్టే అవకాశం లేకుండా పోతోంది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తన బాధ్యతను సరిగా నిర్వహించలేక పోతోంది. దేశం ఏమైపోతున్నా పట్టించుకోవడం లేదు. బడ్జెట్ సమావేశాల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా సమస్యలపై చర్చిస్తారని ఆశిస్తున్న దేశ ప్రజల అడియాశలు కాక తప్పడం లేదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించారు. రాష్ట్రపతిపై తల్లీకుమారులు సోనియా, రాహుల్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారి అహంకారానికి ఇది పరాకాష్ట అని చెప్పాలి. ఇకపోతే అనవసర సమస్యలపై మాట్లాడుతున్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు, దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చకు సిద్దంగా ఉండడం లేదు. ఒకప్పుడు బబ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలను చూస్తే అధికార పక్షం వణికి పోయేది. ఏ సమస్యను ఎక్కడ లేవదీస్తారో అన్న భయం ఉండేది. ప్రతిపాదనల్లో కోతలు విధించేవారు. సవరణలకు పట్టుబట్టేవారు. అదనపు కేటాయింపులు జరిగేలా చూసేవారు. కమ్యూనిస్టుల ప్రధానంగా ఈ పాత్ర పోషించేవారు. కానీ కమ్యూనిస్టులు లేకపోవడం, ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారానికి బాగా అలవాటై పోవడం వల్ల ప్రతిపక్ష బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదు. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం వెండి ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి.ఉప్పులు,పప్పులు సామాన్యుడికి అందనంతగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో సమావేశాల్లో ఒక్కో సమస్యపై చర్చించినా సమయం సరిపోదు. కానీ కాంగ్రెస్, ఇతర విపక్ష సభ్యులు అనవసర సమస్యలను నెత్తికి ఎత్తుకుని సభా సమయాన్ని వృధా చేసుకుంటున్నాయి. అభివృద్ధి పేరుతో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొడుతూ కాలక్షేపం చేస్తోంది. పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశానని ప్రధాని మోడీ పదేపదే చెబుతున్నారు. అయితే పెరుగుతున్న ధరలతో సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే.. ఎండమావిని చూపి నీళ్లు తాగమనే మాటలు చెబుతున్నారన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని పదేపదే చెబుతున్నారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ సడలింపులపై ఒక్కరూ మాట్లాడడం లేదు. తానో గొప్ప విజనరీ అని చెబుతున్న చంద్రబాబు కూడా దీనిపై ఎక్కడా చర్చించడం లేదు. ఎన్‌డిఎ భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేవలం పొగడ్తలకే పరిమితమయ్యారు. ఏ అంశాన్ని కదిలించడం లేదు, కదిలిస్తే తన రాష్ట్రానికి ఎక్కడ నిధులు రావో అన్న భయం ఆయనలో ఉంది. నితీశ్ కుమార్ తదితరులు కూడా ప్రేక్షకులుగా మారారు. ప్రధాన ప్రతిపక్షమే నాయకత్వ లోపంతో ఉంది. రాహుల్‌కు దేశంపైనా, సమస్యలపైనా అవగాహన లేకుండా పోవడం కూడా ఇందుకు కారణమని చెప్పుకోవాలి. నిజానికి జిఎస్టీపై తక్షణం ఈ సమావేశల్లో చర్చించాలి. దానివల్ల కలుగుతున్న దుష్పరిణామాలను చర్చించాలి. పన్నుల వల్ల ప్రజలు ఎంతగా దెబ్బతింటున్నారో చర్చించాలి. కాంగ్రెస్, ఇతర విపక్షాలు ఈ ఒక్క అంశంపై ఎన్నిరోజులైనా చర్చించేందుకు నిలబడగలగాలి. కానీ ఆ పని చేయడం లేదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్లకు చేరడం చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలపై పన్నుల కొరడా అని గుర్తించడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితు ల్లో ఉన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండ లేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణ లు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. ఆదాయపు పన్ను సడలింపులు, ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపులు కేవలం పైపూతలు మాత్రమే. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, జిఎస్టీ వంటి అంశాలపై పార్లమెంటులో చర్చించాలి. ఇందుకు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ కసరత్తు చేయాలి. ప్రభుత్వాన్ని నిలదీయగలగాలి. ప్రజల్లో ఇమేజ్ పొందాలంటే ఇదే సమయం. బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయగలిగేంతగా బలం ప్రతిపక్షానికి ఉంది. దీనిని ఉపయోగించుకునే సామర్థ్యం రాహుల్‌కు ఉందా లేదా అన్నది చూడాలి. ప్రతిపక్షనేతగా ఎదగాలంటే ప్రజల సమస్యలపై చర్చించాలి. ఏదో ఒక పనికిరాని సమస్యను ముందుకు వేసుకుని ధర్నాలు, ప్లకార్డు ప్రదర్శనలు చేసినంత మాత్రాన ప్రజలు పట్టించుకోరు. ప్రధాన సమస్యలపై చర్చించేలా కాంగ్రెస్‌లో కూడా సరైన నేతలు కాని, సలహాలు కానీ ఇచ్చేవారు కరువయ్యారు. అందుకే మోడీని ఎదిరించేలా ప్రతిపక్ష బాధ్యతలను రాహుల్ నిర్వహించడం లేదు.

# సొంతింటి కలకు ప్రభుత్వాల మోకాలడ్డు

- ధరలకు తోడు అనేక రకాల పన్నుపోట్లు

**హైదరాబాద్,ఫిబ్రవరి10( వెలుతురు):**





హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. రియల్ రంగం పూర్తిగా దెబ్బతింటోంది. ప్రజల్లో ఇల్లు కొనుక్కోవాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వా తీరు ఉంటోంది. భూముల ధరలు పెరగడం, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచడం, ఇళ్లు అందుబాటులో లేకుండా పోవడం అన్నది అభివృద్ధికి సంకేతం కాదు. ఇది తిరోగమన చర్యగా చూడాలి. ప్రధానంగా రియల్ రంగంతో వేలాదిమంది ఉపాధి పొందుతున్నారు. వివిధ రకాల వృత్తులు దీనితో పెనవేసుకుని వున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాలయాపన చేస్తూ...పోయేబదులు సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించాలి. ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ కొనాలను కుంటున్న వారికి పన్నుల భారతం తడిసి మోపెడు అవుతోంది. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది నుంచి 20 లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. తెలంగాణలో కెసిఆర్ పుణ్యమా అని లోన్‌పైనా 50వేల అదనపు పన్నులు వేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు దోపిడీ కేంద్రాలుగా మారాయి. నిజానికి బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే కనిపిస్తోంది.దసామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతు న్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్దాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ప్రధాన మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ అభివృద్ధిలో దూసుకుని పోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి.

# డంకీ రూట్‌లో అక్రమంగా ప్రవేశం

- సాహసంతో ప్రాణాల మీదకు తెచ్చుకున్న జనం
- తాజాగా పంజాబీ యువకుడు దుర్మరణం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10( వెలుతురు):**




డంకీ రూట్..అంటే దొంగమార్గమని వేరుగా చెప్పనక్కరలేదు. అగ్రరాజ్యంలో ఈ రూట్లో ప్రవేశించేందుకు యత్నించిన అనేకమంది అసవులు బాసారు. ఇందులో అనేకదేశాల వారూ ఉన్నారు. భారీతయులు కూడా ఇలా ప్రతయ్నించి ప్రాణాలు పోగట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే అక్రమంగా తమ దేశానికి వచ్చిన 104 మంది భారతీయులను ఇటీవల అమెరికా తిప్పి పంపిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులపై ట్రంప్ మొదటినుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు పక్రియను వేగవంతం చేశారు. ఈక్రమంలోనే ఇటీవల 104 మంది భారతీయులను సైనిక విమానంలో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే. దీంతో అగ్రరాజ్యంలోకి అక్రమంగా వెళ్లగలిగే మార్గాలపై చర్చ మొదలైంది. ఈనేపథ్యంలోనే తాజాగా ఓ పంజాబీ యువకుడు డంకీ రూట్ లో అమెరికా వెళ్తూ మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగు చూసింది. 33 ఏళ్ల గుర్‌ప్రీత్‌సింగ్ గ్వాటెమాలాలో గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఈ విషయాన్ని మృతుడి కుటుంబసభ్యులు మీడియాకు వెల్లడించారు. 'నా సోదరుడు గుర్‌ప్రీత్ అమెరికా వెళ్లేందుకు మూడు నెలల కిందట ఇంటి నుంచి బయల్దేరారు. ఇందుకోసం చండీగఢ్‌లోని ఏజెంట్ బల్వీందర్‌సింగ్‌ను సంప్రదించాడు. అతడు రూ.16.5 లక్షలు తీసుకొని నా సోదరుడిని గయానా పంపించాడు. అక్కడ ఓ పాకిస్థానీ ఏజెంట్‌కు అప్పగించాడు. అనంతరం మరికొందరు వలసదారులతో కలిసి పనామా అడవి గుండా కొలంబియాకు బయల్దేరాడు. మధ్యలో ఓసారి మాకు ఫోన్ చేసి గ్వాటమాలాలోని హోటల్‌లో ఉన్నట్లు చెప్పారు. ఆ తర్వాత ఇటీవల ఓ వ్యక్తి మాకు ఫోన్ చేసి గుర్‌ప్రీత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పాడు. కారులో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నాడని తెలిపాడు. ఆ తర్వాత ఐదారు నిమిషాలకే నా సోదరుడు చనిపోయినట్లు సమాచారమిచ్చారు' అని గుర్‌ప్రీత్ సోదరుడు తారాసింగ్ మీడియాకు వివరిస్తూ కన్నీరుమున్నీరయ్యారు. తన సోదరుడి మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు సాయం చేయాలని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని వేడుకున్నారు. మృతుడి కుటుంబాన్ని పంజాబ్ రాష్ట్ర మంత్రి కుల్దీప్‌సింగ్ దలివాల్ పరామర్శించారు. 'గుర్‌ప్రీత్ మరణం విచారకరం. ఎవరైనా సరే ఏ దేశానికైనా అక్రమమార్గంలో వెళ్లొద్దు. చట్టపరంగా అన్ని అనుమతులు తీసుకొని వెళ్లండి. డంకీ రూట్‌లో వెళ్లడం సరికాదని మంత్రి సూచించారు.

# విమర్శకులకు శతకంతో సమాధానం

- మరోమారు దూకుడు ప్రదర్శించి రోహిత్
- చాలాకాలం తరవాత ఆకట్టుకున్న కెప్టెన్

**కటక్,ఫిబ్రవరి10( వెలుతురు):**




ఆడు మగాడ్రా బుజ్జీ..అన్న ఓ సినిమా డైలాగ్ ఇప్పుడు కెప్టెన్ రోహిత్ శర్మకు సరిగా సరిపోతోతుంది. విమర్శకులకు తన శతకంతో గట్టిగా సమాధానం చెప్పాడు. ఇటీవలి కాలంలో పేలవమైన ఫామ్‌లో ఉన్న రోహిత్ కటక్ వన్డేలో వీరవిహారం చేశాడు. మునుపటి రోహిత్ అని నిరూపించు కున్నాడు. భారీ స్కోరు కళ్లముందున్నా...అలవోకగా ఆడుతూ సాగాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో భారత్ జోరు కొనసాగుతోంది. వరుస మ్యాచ్‌లలో విఫలమవుతూ వస్తున్న టీమిండియా సారథి రోహిత్ శర్మ సెంచరీతో కదంతొక్కాడు. 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సర్లతో చెలరేగిన హిట్‌మ్యాన్ 119 పరుగులు చేసి భారత్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. రోహిత్‌కు తోడు మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్(60) సైతం అర్ధ శతకంతో చెలరేగి భారత్‌కు శుభారంభం ఇచ్చారు. మూడ వన్డేల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. మరో మ్యాచ్ మిగిలుండగానే 2–0తో సిరీస్ కైవసం చేసుకుంది. మొత్తంగా రోహిత్ చాలారోజల తరవాత కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. కటక్ వండేలో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకే ఆలౌటైంది. బెన్ డక్కెట్(65), జోరూట్(69) హాఫ్ సెంచరీలతో రాణించగా.. లియామ్ లివింగ్ స్టోన్(41), జోస్ బట్లర్(34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/35)రాణించగా.. మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం లక్ష ఛేదనకు దిగిన భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 308 పరుగులు చేసి విజయం సాధించింది. కెప్టెన్ రోహిత్ శర్మ శతక్కొట్టగా.. శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీతో రాణించాడు. శ్రేయస్ అయ్యర్(44), అక్షర్ పటేల్(41 నాటౌట్) బ్యాట్ ఝులిపించారు. ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ(5) మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. భారీ లక్ష్యచేధనకు దిగిన భారత్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ భారీ సిక్సర్లతో విధ్వంసం చేశాడు. పవర్ ప్లేలోనే టీమిండియా వికెట్ నష్టపోకుండా 77 పరుగులు చేసింది. పవర్ ప్లేలోనే రోహిత్ శర్మ 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. తర్వాత శుభ్‌మన్ గిల్ 45 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. 136 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని జేమీ ఓవర్టన్ విడదీసాడు. శుభ్‌మన్ గిల్‌ను క్లీన్ బౌల్ చేశాడు. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ తనదైన కవర్ డ్రైవ్‌తో బౌండరీ కొట్టాడు. కానీ అతన్ని ఆదిల్ రషీద్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ చెలరేగాడు. ఆదిల్ రషీద్ వేసిన 26వ ఓవర్‌లో రెండో బంతిని సిక్సర్ తరలించి 76 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. రోహిత్‌కు ఇది 32వ శతకం కావడం విశేషం. సెంచరీ అనంతరం మరింత దూకుడుగా ఆడిన రోహిత్ వేగంగా పరుగులు చేశాడు. లివింగ్ స్టోన్ బౌలింగ్‌లో ఆదిల్ రషీద్‌కు క్యాచ్ ఇచ్చి రోహిత్ వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 70 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. మొత్తంగా రోహిత్ శర్మ దూకుడుతో అభిమానులు కేరింతలు కొట్టారు. చాలకాలం తరవాత క్రికెట్ మజాను ఆస్వాదించారు.

# కోర్టును తప్పుదోవ పట్టించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి..

- **జోనల్ కమిషనర్ తో యుగంధర్ రెడ్డి తీవ్ర వాగ్వివాదం...**

**కూకట్ పల్లి ఫిబ్రవరి 10 వెలుతురు:**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, బాలానగర్ కార్పొరేటర్ అవుల రవీందర్ రెడ్డి గ్రౌండ్ ప్లస్ 2 అనుమతులు పొంది అక్రమంగా అదనంగా మరో మూడు అంతస్తులు అక్రమంగా నిర్మించి కోర్టుకు అబద్ధపు సాక్ష్యం చెప్పి కోర్టును తప్పుదోవ పట్టించాడని, తక్షణమే చర్యలు చేపట్టి కూల్చివేతలు చేపట్టాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సోమవారం కూకట్పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, కాంగ్రెస్ నేతలతో జోనల్ కమిషనర్ ను కలసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను లిఖిత పూర్వకంగా కోరారు. ఈ సందర్భంగా సోమవారం యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం రెండు అంతస్తులు కట్టుకుంటే కూకట్పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వేధిస్తున్నారని కార్పొరేటర్ కింది కోర్టుకు అబద్ధాలు చెప్పిన వ్యక్తిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమ ఇంటి నిర్మాణాన్ని కూల్చివేయాలని కోర్టు ఆదేశాలు ఉన్నా కూకట్పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, రాజ్యాంగం అందరికీ ఒక్కటేనని, కార్పొరేటర్ కు వేరే రాజ్యాంగం ఏదైనా ఉందా అని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. ఒక దశలో యుగంధర్ రెడ్డి, ఆకుల నరేందర్ ముదిరాజ్, మధు గౌడ్ లకు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. నేపథ్యంలో జోనల్ కమిషనర్ తన గొంతును గట్టిగా చేసి అరిచారు. కాంగ్రెస్ నేతలకు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మధ్య తారాస్థాయిలో వాదోపవాదాలు జరగడంతో అధికారులు మధ్యలో కలుగజేసుకుని సర్ది చెప్పారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 420 అని సంబోధించి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, కార్పొరేటర్ అవుల రవీందర్ రెడ్డిని ఉపేక్షించే పరిస్థితి లేదని, 420 ఆవుల రవీందర్ రెడ్డికి కూకట్పల్లి జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు సహకరిస్తున్నారని తీవ్రంగా ఆగ్రహించారు. అధికారుల చేతగాని తనంతోనే హై కోర్టు ఆదేశాలు ఉన్నా కూడా జోనల్ కమిషనర్ కూల్చివేతలు చేపట్టకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం కమిషనర్ యుగంధర్ రెడ్డి, మధు గౌడ్ లతో సామరస్యంగా సమస్యను విన్నారు. జోనల్ కమిషనర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమంగా అదనంగా మరో మూడు అంతస్తుల అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు.

# కేంద్ర రాష్ట్ర బడ్జెట్ లో మాకు తగిన వాటా కల్పించండి

- **ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా**
- **యం.వి. రమణ రాష్ట్ర కన్వీనర్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 10:**



ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈరోజు ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా వేలాదిగా తరలివచ్చిన కల్లుగీత కార్మికులు రైతులు, కూలీలు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, యువకులు, గిరిజనులు మరియు చేతి వృత్తిదారులు సభాధ్యక్షులుగా వ్యవహరించిన చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం.వి. రమణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీలకు, వృత్తిదారులకు మొండి చేయి చూపిందని. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమైనా మార్చిలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో చేతి వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమగ్ర కుల గణన సర్వే లో బీసీలు 46% ఉన్నారని చెప్పారు తప్ప కులాల వారీగా వివరాలు ఎందుకు బయట పెట్టడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి కబురులు చెప్పకుండా ఇచ్చిన మాట ప్రకారం స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టులు వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పాలని, కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించాలని, కల్లు గీత కార్మికుల కు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ ధర్నా నుద్దేశించి ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు ప్రసంగించారు.




# బచ్ పన్ స్కూల్ విద్యార్థుల కుంగఫు ,కరాటే పోటీల్లో ప్రతిభా

**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 10:**





సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో 4వ ఇంటర్నేషనల్ న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ కుంగుపు కరాటే ఛాంపియన్ పోటీలను నిర్వహించారు, ఈ పోటీల్లో హయత్ నగర్ లోని బచ్ పన్ స్కూల్ కు చెందిన టైగర్స్ కుంగ్ ఫు 9 మంది విద్యార్థులు ,అండర్ 12వ కటాస్ విభాగంలో ఏ శ్రీనిక రెడ్డి, డి శ్రీమీద , ఎం ఆరుష్ , ఎం ఆరాధ్య గోల్డ్ మెడల్ అలాగే ఎస్ పవన్ రుత్విక్ , పి ఆరాధ్య రెడ్డి సిల్వర్ మెడల్ కూటమి విభాగంలో జి కీర్తన్, ఏ వీక్షిత్ రెడ్డి బ్రౌజ్ మెడల్ తమ అత్యున్నత ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు, ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ కొమిరెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థులు చదువుతోపాటు కుంగ్ఫు ఫు, మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ నేర్చుకోవడం వలన మంచి ఆరోగ్యం, క్రమశిక్షణ కలిగి ఆత్మరక్షణ,గుండె ధైర్యం మంచి మేధస్సు ఎవరైనా తమ పైన దాడి చేసినప్పుడు తమకు తాము ఆత్మరక్షణ నేర్చుకోవాలని అన్నారు,స్కూల్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి , ఉపాధ్యాయ బృందం అనురాధ దేవి, శ్వేత లు కోచ్ మునుకుంట్ల శివ గౌడ్ ని ఈ సందర్భంగా అభినందించారు.

# బర్డ్ ఫ్లూ వ్యాధి సోకుతుంది జాగ్రత్త


- **ఆంధ్ర ప్రదేశ్ లో సోకుతున్న బర్డ్ ఫ్లూ కేసులు**
- **కోళ్ల యజమానులు వెటర్నరీ డాక్టర్ లను సంప్రదించాలి**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10:**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఫౌల్ట్రీలలో బర్డ్ ఫ్లూ వ్యాధి సోకుతున్నందున కోళ్ల ఫారాల యజమానులు గుర్తుతెలియని బర్డ్స్ చనిపోతే వెంటనే సంబంధిత వెటర్నరీ దవఖానాలో సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో వెటర్నరీ అధికారి బర్డ్ ఫ్ల్యూ వ్యాదిపై ప్రభుత్వం ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సూచించినందున కలెక్టర్ జిల్లాలోని కోళ్ళ ఫారాల యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వెటర్నరీ సిబ్బంది కోళ్ళ ఫారాలకు వచ్చినప్పుడు సహకరించి వారికి, ఏదేని కోళ్ళ ఎక్కువ మొత్తంలో చనిపోతో వెంటనే సమాచారం అందించాలని అన్నారు. ఎక్కడైన కోళ్ళు వ్యాధి సోకి చనిపోయినట్లైతే వాటిని పాతిపెట్టి, బయో కెమికల్ పౌడర్ చల్లాలని, ఇంకా వేరే కోళ్ళ ఫారాలకు సోకకుండా నివారించాలని తెలిపారు. మన రాష్ట్రంలోని ఖమ్మంలో బర్డ్ ఫ్లూ వ్యాధి సోకినందున జిల్లాలోని పౌల్ట్రీ యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## బిక్ష పతి జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన న్యాయవాదులు

**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 10:**

హయత్నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్ పుట్టినరోజు సందర్బంగా హయత్నగర్ కోర్టు కార్యవర్గ సభ్యులు సింగపంగు రాజేష్ ,వేదం సాయికృష్ణ లు అభయ బ్లడ్ బ్యాంకు చింతలకుంట నందు రక్తదానం చేశారు, సోమవారం నాడు బొడ్డు బిక్షపతి గౌడ్ పుట్టినరోజు రోజు సందర్బంగా హయత్నగర్ కోర్టు బార్ అసోసియేషన్ కార్యవర్గం మరియు రంగారెడ్డి జిల్లా కోర్టు కార్యవర్గ సభ్యులు మరియు తోటి న్యాయవాదులు భారీ సంఖ్యలో హాజరై పుట్టినరోజు వేడుకలను ఘనంగా హయత్నగర్ కోర్టు మరియు రంగారెడ్డి జిల్లా కోర్టు లో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ తన పై ప్రేమ అభిమానం చూపిస్తూ తన జన్మదిన0 ను ఘనంగా నిర్వహించిన వారికి కృతజ్ఞతలు తెలియ చేశారు,ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ మరియు హయత్నగర్ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,

## ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 89వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**అల్వాల్ వెలుతురు ఫిబ్రవరి 10:**

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, అల్వాల్ బ్రాంచ్ సోమవారం రోజున ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 89వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంది, దీనిని దాని వ్యవస్థాపక చైర్మన్ ఎం. సిటి. స్థాపించారు. 10.02.1937న ఎం. చిదంబరం చెట్టియార్. ఈ ప్రత్యేక దినోత్సవం సందర్భంగా, అల్వాల్ బ్రాంచ్ 1977లో ప్రారంభించబడిందని, కస్టమర్ల మద్దతుతో రూ.275.00 కోట్ల వ్యాపారాన్ని దాటిందని, 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.300.00 కోట్ల వ్యాపారాన్ని దాటాలని బ్రాంచ్ లక్ష్యంగా పెట్టుకుందని బ్రాంచ్ మేనేజర్ ప్రకటించారు. బ్యాంకు అందించే వివిధ ఉత్పత్తులు, 8.05% వరకు వడ్డీతో 444 రోజులకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు మరియు కేవలం రూ.20/-కే రూ.2.00 లక్షల ప్రమాద బీమా పథకం గురించి కూడా ఆయన వివరించారు. ఈ వేడుకలు బ్రాంచ్ మేనేజర్ మెగావత్ థారాచంద్ (చీఫ్ మేనేజర్), నవీన్ కుమార్ కె (సీనియర్ మేనేజర్), కోడిగుడ్ల సుధీర్ (అసిస్ట్ మేనేజర్), పి రాఘవేందర్ రెడ్డి (అసిస్ట్ మేనేజర్), అనిరుధ్ జెనా (క్లర్క్), శ్రీరామ్ (క్లర్క్), రవీనా విజయ్ కుమార్ (రిటైర్డ్ చీఫ్ మేనేజర్) మరియు ప్రియమైన సీనియర్ సిటిజన్ కస్టమర్లు మరియు బ్రాంచ్ యొక్క ఇతర కస్టమర్ల సమక్షంలో జరిగాయి.

## రంగారెడ్డి ప్రజావాణి కి 67 ఫిర్యాదు లు

- కలెక్టర్ నారాయణ రెడ్డి



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 10:**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (67) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ - 35 , విద్యుత్ శాఖ - 04, పిడి హౌసింగ్ - 10, సర్వేలాండ్ - 4, మెప్మా - 3, విద్యాశాఖ - 5, డిపిఓ - 2, డిఆర్డిఓ - 4 మొత్తం 67 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు,

## బోడుప్పల్ శ్రీ బ్రిలియంట్ స్కూల్ సైకో ప్రిన్సిపాల్ రవీందర్ రావు ను వెంటనే అరెస్ట్ చేయాలి.

- బీసీ నేత లింగంగౌడ్ డిమాండ్



**మేడిపల్లి వెలుతురు ఫిబ్రవరి 10:**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్లో శ్రీ బ్రిలియంట్ స్కూల్లో సైకో ప్రిన్సిపల్ రవీందర్ రావు విద్యార్థులపై లైంగిక వేధింపులకు గురి చేస్తూ శునకానందం పొందుతున్నాడని వెంటనే అతనిపై కేస్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద జాజుల మాట్లాడుతూ విద్యా బుద్ధులు నేర్పుతూ విద్యార్థులను సొంత పిల్లల చూసుకుంటూ వారి యొక్క భవిష్యత్ ను తీర్చిదిద్ది గొప్ప ప్రయోజకులను చేయాల్సింది పోయి ఇలా ఒక రాక్షసుడి వలె ప్రవర్తించడం సమాజం తలదంచుకునేలా ఉందన్నారు. స్కూల్ గుర్తింపు రద్దు చేసి ప్రిన్సిపల్ ను ఖటినంగా శిక్షించాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు

# జనంపల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు

## వెలుగులోకి తెచ్చిన వెలుతురు న్యూస్ రమేష్ గౌడ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 10**
మండల పరిధిలోని జనంపల్లి గురుకుల పాఠశాలను సోమవారం యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. పాఠశాలలో ఏం జరుగుతుందని ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజా కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.వారం రోజులలో పనితీరు మారకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రిన్సిపల్ మరియు స్టాఫ్ తో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.విద్యార్థినిలతో దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు.విద్యార్థినిలతో తల్లిదండ్రులు ఆందోళన పడొద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులతో పని చేపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల విద్యార్థినిలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బాత్రూమ్ లో లైట్స్ లేక ఇబ్బంది పడుతున్నామని విద్యార్థినిలతో ఆవేదన వ్యక్తంచేశారు.స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే బాత్రూమ్ లో లైట్ మరియు టాప్స్ ఏర్పాటు చేయాలని, ఏఈ పంచాయతీ రాజ్ ని ఆదేశించారు.విద్యార్థినిలతో కోతులతో ఇబ్బందిగా ఉంది అని తెలియజేశారు. వెంటనే స్పందించి సోలార్ పెన్సింగ్ ను ఏర్పాటు చేయాలని, ఏఈ పంచాయతీ రాజ్ కి ఆదేశాలు జారీచేశారు. విద్యార్థినిలతో నాణ్యమైన భోజనం అందించాలని, సూచించారు .ఓవర్ హెడ్ ట్యాంక్ ఎక్కి శుభ్రతను స్వయంగా పరిశీలించి, నీళ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని చెప్పారు.వెంటనే శుభ్రం చేయించాలని ప్రిన్సిపాల్ కి ఆదేశించారు.వెంటనే శుభ్రం చేయాలని సానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని ఎంపీడీఓ కి ఆదేశాలు జారీ చేశారు.వంట గదిని శుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ వార్డెన్ ని ఆదేశించారు. నాణ్యమైన సరుకులు అందించాలని సూచించారు. కాంట్రాటర్ నాణ్యమైన మరియు బ్రాండెడ్ సరుకులు ఇవ్వకపోతే వార్డెన్ వాటిని తిరస్కరించాలని ఆదేశించారు.ఆహారంలో నాణ్యత , శుభ్రత లోపిస్తే, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఆర్డీఓ పర్యవేక్షణలో మెడికల్ క్యాంపు ని నిర్వహించాలని డీఎంఎహ్ఓ కి ఆదేశాలు జారీ చేశారు.





## బీసీ విద్యార్థి యువజన సంఘాల సమైక్య సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా పేరం వెంకటేశ్వర్లు యాదవ్ నియామకం

- రాష్ట్ర అధ్యక్షులు అనంతల రామ్మూర్తి గౌడ్



**సూర్యాపేట వెలుతురు ఫిబ్రవరి 10:**
చట్టసభలను బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కేంద్రంలో కూడా కుల జన గణన జరపాలని, స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని దానికి చట్టబద్ధత కల్పించాలని విద్య వైద్య రాజకీయ రంగాల్లో బీసీలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ అమలు చేయాలని దానికి ప్రతి ఒక్క బీసీ బిడ్డ ముందు వరుసలో ఉండాలని విద్యార్థి యువజన సంఘం పిలుపునిచ్చింది సంఘం విస్తరణలో భాగంగా సూర్యాపేట జిల్లా నూతన అధ్యక్షుడు నియామకం జరిగింది పేరం వెంకటేశ్వర్లు యాదవ్ గారిని నియమించినట్లు రాష్ట్ర కమిటీ తీర్మానించడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు గుర్రం విజయ్ కుమార్ మరియు శ్రీనాథ్ గౌడ్ మరియు శ్రీనివాస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## అబిద్ అలీ ఖాన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఎస్ఎస్సి విద్యార్థులకు మోడల్ పేపర్ల పంపిణి




**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 10:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మూసా నగర్ కాలోనిలోగల సనా స్కూల్ ఎక్సలెన్స్ పాఠశాల 10 వ తరగతి విద్యార్థులకు అబిద్ అలీ ఖాన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా తయారు చేయబడిన ఎస్ ఎస్ సి తెలుగు సెకండ్ లాంగ్వేజ్ క్వశ్చన్ బ్యాంక్ మోడల్ పేపర్ లను తమ్రేజ్ ప్రిన్సిపాల్ జమీల్ సిద్ధిఖీ, సనా స్కూల్స్ చైర్మన్ ముహమ్మద్ ఆసిఫ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు ముహమ్మద్ వసీం ఘౌరి, సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ కరీం సమక్షంలో విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే 10 వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిచడానికి అబిద్ అలీ ఖాన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా తయారు చేయబడిన ఎస్ ఎస్ సి తెలుగు సెకండ్ లాంగ్వేజ్ క్వశ్చన్ బ్యాంక్ మోడల్ పేపర్ లను జాహిద్ అలీ ఖాన్, సియాసత్ ఉర్దూ న్యూస్ పేపర్ ఎడిటర్ అలాగే అమీర్ అలీ ఖాన్, న్యూస్ ఎడిటర్ ఎమ్మెల్సీ ద్వారా విద్యార్థులకు మోడల్ పేపర్ అందించడం చాలా గొప్ప విషయమని వారి సేవలను కొనియాడారు. వారు అందించిన ఈ మోడల్ పేపర్ ద్వారా విద్యార్థులు పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించడానికి తొడపడ్తాయని అభిప్రాయపడ్డారు. వారు వీరు భవిష్యత్తులో కూడ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ సందర్బంగా ముహమ్మద్ వసీం ఘౌరి మాట్లాడుతూ అమీర్ అలీ ఖాన్, న్యూస్ ఎడిటర్ ఎమ్మెల్సీ ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజులలో వారికి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కాలని విద్యార్థులు ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ముహమ్మద్ ముజాహిద్, ప్రిన్సిపాల్ ముహమ్మద్ మతీన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ లల్లో అవినీతిని అరికట్టాలి

- తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 10:**



రాష్ట్ర ఇసుక రీచ్ లలో జరిగే అక్రమాలు అరికట్టాలని రాష్ట్ర ఇసుక లారీల యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర తాజా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీ తీసివేసే విధంగా చూడడం ద్వారా ఈ రంగం లో ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 5 లక్షల కుటుంబాలు ఆధార్పడి జీవిస్తున్న వారీ పరిస్థితి అయోమయం గా మారిందని యాదయ్య గౌడ్ అవేదన వ్యక్తం చేశారు, గత కొన్ని నెలలుగా టీజీఎండిసి నిర్వహించిన ఇసుక డంపింగ్ టెండర్లలో, టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు,గవర్నమెంట్ కు ప్రతిరోజు 2.30.72000 అక్షరాల రెండు కోట్ల 30 లక్షల 72,000 వేలు రూపాయలువచ్చే రెవిన్యూ ఆదాయాన్ని గండి కొడుతున్నారని ఆరోపించారు,వివరాల్లోకి వెళితే ప్రతి ఒక్క లారీ టి జి ఎండి సి ఆన్లైన్ లో 14 చక్రాల లారీ 32 టన్నులు మరియు 16 చక్రాల లారీ 35 టన్నులు బుకింగ్ చేసుకొని ఇసుక కోరీలకు వెళుతున్నారు,ఇసుక క్వారీలో వెళ్ళిన తర్వాత అసలు తతంగం ఇక్కడ మొదలవుతుందన్నారు, ముఖ్యమైన విషయం తమరి దృష్టికి తీసుకురావాలని ,ఇసుక పాలసీ మార్చేసి రవాణా వ్యవస్థను పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు అప్పచెపుతారని చెప్పి వార్తలు సోషల్ మీడియాలో మరియు లారీ యజమానుల్లో వాట్సాప్ లో గ్రూపులో వైరల్అవుతున్నాయన్నారు, అదే గనుక జరిగితే కొన్ని లక్షల కుటుంబాలు రోడ్డున పడతాయి అంతే కాకుండా ఆత్మహత్య చేసుకుంటున్నారు.తక్షణమే ఈ ఓవర్ లోడ్ సమస్య ఇసుక అక్రమ రవాణా సమస్య ను పరిస్కారం కావాలంటే మీరు జిల్లా కలెక్టర్ కు మరియు జిల్లా ఎస్పీ కి తమ అధీనం లో ఉన్న మైనింగ్ అధికారులకు మరియు రవాణా శాఖ అధికారులకు తక్షణమే ఆదేశాలు ఇవ్వలని యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు,

## కాషాయ సంద్రమైన నల్లగొండ నగరం ...






**నల్లగొండ వెలుతురు ఫిబ్రవరి 10:**
నల్గొండ, వరంగల్, ఖమ్మం, జిల్లాల ఉపాధ్యాయ ఏమ్మెల్సీ స్థానానికి తపస్ బలపరిచిన బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గారి నామినేషన్ సమావేశం – ర్యాలీ కార్యక్రమంకు వేలాదిగా తరలివచ్చిన తపస్ ఉపాధ్యాయ శ్రేణులు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా హాజరైన కామారెడ్డి శాసనసభ్యులు గంద్ర వెంకటరమణా రెడ్డి, ఉపాధ్యాయ ఏమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు తీకుళ్ల సాయిరెడ్డి, ABRSM రాష్ట్ర ప్రభారి విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అలుగుపల్లి పాపిరెడ్డి, తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, యాదాద్రి జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా, ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్ రెడ్డి, వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు, శ్రేయోభిలాషులు, నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి మాట్లాడుతూ..

దశాబ్దకాలంగా పేరుకుపోతున్న ఉపాధ్యాయ, అధ్యాపక మరియు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం.....

ఉపాధ్యాయ,అధ్యాపక వాణిని ప్రభుత్వానికి బలంగా వినిపించే కంచు కంఠానికి రాచబాట వేయటానికి....

డిఏ మరియు PRC సాధన కోసం..

317 సమస్య సాధన కోసం..

OPS సాధన కోసం

మోడల్ స్కూల్స్, రెసిడెన్సియల్ స్కూల్స్, మరియు KGBV స్కూల్స్ సమస్యల పరిష్కారం కోసం..

ఉన్నత విద్యలో నెలకొన్న సమస్యల సాధన కోసం..

పెండింగ్ లో ఉన్న ఆర్థిక పరమైన బిల్లుల కోసం..

తపస్ బలపరిచిన బీజేపీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి గారికి మద్దతు ఇవ్వగలరని ఉపాధ్యాయ,అధ్యాపక వర్గాన్ని అభ్యర్థించడమైనది

## గడ్డం స్వామి వర్ధంతికి హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 10**
మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా అతని ఇంటి వద్ద గడ్డం స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం గడ్డం స్వామి యొక్క సేవలను గుర్తు చేసుకుంటూ, అనునిత్యం పార్టీ కోసం శ్రమించే వ్యక్తి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, ఎండి అమీర్, సింగిల్ విండో డైరెక్టర్ మంగళపల్లి కొండల్ రెడ్డి, నాయకులు బత్తుల వెంకన్న, జాడ సంతోష్, మిర్యాల మల్లేశం, పులిపలుపుల వీరస్వామి, మారోజు అనంత చారి, బతిని మహేష్, జోగుల సత్యనారాయణ, బద్దం గోపాల్, బత్తుల దశరథ, బత్తిని నాగరాజు, ప్రదీప్ కిరణ్ స్వామి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏ షరతులు లేకుండా ఉపాధి కూలీలకు ప్రభుత్వం వ్యవసాయ కూలీలుగా గుర్తించి డబ్బులు ఇవ్వాలి.

### - డాక్టర్ నకరకంటి అశోక్

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 10**



భారతదేశంలో ప్రజలు జీవన ఉపాధి లేక ఎంతోమంది చనిపోతున్నందువల్ల అప్పటి ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చి ప్రజలను ఆదుకోవడం జరిగింది. ఉపాధి హామీ ద్వారా ఎంతో మంది వ్యవసాయ కూలీలు ఉపాధిలో, పనిచేసే ప్రజలు జీవన ఉపాధి పొందారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వారిని 2023 నుంచి 20 రోజులు పని చేస్తేనే ఉపాధి హామీ కూలీలను గుర్తించి, వ్యవసాయ కూలీలుగా డబ్బులు ఇస్తానని, చెప్పడం అంటే వ్యవసాయ కూలీలు నష్టపోవడమే. గతంలో ఉపాధి హామీ పథకం మొదలైన నుండి ఇప్పటివరకు ఎవరైనా 20 రోజులు పని చేశారో వారందరినీ వ్యవసాయ కూలీలుగా గుర్తించి ఆదుకోవడానికి వారి ఖాతాలలో డబ్బులు జమ చేసి వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలని కోరుతున్నా.ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారికి తగిన న్యాయం చేయుటకు ప్రభుత్వం పునరాలోచన చేసి ఉపాధి కూలీలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న.

## అభాగ్యులకు అండగా జాంబవ మహాసేన



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 10**
మండలం కేంద్రంలోని నీరునెముల గ్రామంలో గతవారం 2 వ తేదీన అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చిప్పలపల్లి రామక్క కుటుంబానికి 12,600 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి, వారి కుటుంబానికి అండగా నిలుస్తామని జాంబవ మహాసేన నాయకులు అన్నారు.జాంబవ మహాసేన ఎల్లప్పుడూ నిరుపేదలకు అండగా నిలుస్తుందని వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పిస్తుంది, అని అన్నారు.

## స్నేహానికన్నా మిన్న లోకాన లేదురా అనే పదం అక్షరాల నిజం

- చిన్ననాటి స్నేహితులు 85000 వేల రూపాయలు ఆర్థిక సహాయం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 10**
సిరిపురం గ్రామానికి చెందిన కానుకుంట్ల నర్సిరెడ్డి, తండ్రి పుల్లారెడ్డి ఇటీవల 14-1-2025 రోజున అనారోగ్యంతో మృతి చెందగా, అతని భార్య సునీత, ఇద్దరు కుమారులు, ఒక కూతురు యొక్క ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న వెలిమినేడు జెడ్ పి హెచ్ ఎస్ గ్రామానికి చెందిన వారి క్లాస్మేట్స్ ఆమెకు తమ వంతుగా 85 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారు. వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాంకాల జ్యోతి, సిరిపురం పంచాయతీ కార్యదర్శి ఏ భరత్ కుమార్, నాతి నరేష్, పొట్ట రాధా, గడ్డం మమత, ఆరూరి నాగమణి, కే హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలి

*లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ భూక్యా రాజు నాయక్*

**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 10:**



ఈనెల 15న సంత్ సేవాలాల్ మారాజ్ 286వ జయంతి సూర్యాపేట జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క గిరిజన తండాలలో సేవాలాల్ మారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ భూక్య రాజు నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చెసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మారాజ్ గిరిజనులను యావత్ భారత దేశంలోనే లక్షల మంది జనాభా ఉన్న గిరిజనులను అభివృద్ధి కోసం కృషిచేసిన మహానీయుడని కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా తండాల్లో గిరిజన ప్రజలు భోగ్ పండుగను జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రతి ఏటా ఫిబ్రవరి 15వ తారీఖున జరిగే సంత సేవాలాల్ మారాజు జయంతి సందర్భంగా రాష్ట్ర కేంద్ర, ప్రభుత్వాలు కలిసి సెలవుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా శివ స్వాముల పడి పూజా కార్యక్రమం...



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 10:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ కాలనీ శ్రీనివాస్ స్వామి నివాసంలో శివ స్వాముల పనెండు మెట్ల పడి పూజ కార్యక్రమం ఆదివారం సాయంత్రం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభంగా నిర్వహించారు. ముందుగా పూజారి గణేష్ స్వామి రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం శివ స్వాములు పనెండు మెట్ల పూజ కార్యక్రమం నిర్వహించి భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి శివ స్వాములు జహీరాబాద్ పట్టణము, చుట్టు ప్రక్కల గ్రామ శివ స్వాములు పాల్గొని భక్తితో భజన కార్యక్రమాలు నిర్వహించారు. శివ స్వాముల పడి పూజ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు శివ స్వాముల భజనలో నిమగ్నమయ్యారు. శాంతి నగర్. శ్రీనివాస్ స్వామి నివాసం మంతం శివనామ స్మరణతో మారుమోగింది. పూజ కార్యక్రమం అనంతరం శివ స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రేమ్, మలు స్వామి, కన్న, ప్రదీప్, సునీల్, రాజశేఖర్ స్వామి, రవి, హరికృష్ణ స్వామి, మహేష్, సాయి, నాగేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ఆర్ ఏఫ్ నిధి పేదలకు ఒక వరం

- **జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 10:**
ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిందని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణం శాంతి నగర్ కి చెందిన వాజీద బేగంకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదల అయిన రూ15,000 ల విలువ గల చెక్కును స్థానిక మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, నాయకులు అలీంతో కలిసి లబ్దిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకుంటే త్వరగా చెక్కులు మంజురయ్యేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే కు, స్థానిక బిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జహీరాబాద్ లో బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశ

- **పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్...**





**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 10:**
పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కమలం పార్టీ అభ్యర్థుల విజయం ఖాయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్ తో కలిసి పాల్గొన్నారు. పూర్వపు ఉమ్మడి జిల్లాల్లోని పట్టభద్రులు, ఉపాధ్యాయులు ప్రశ్నించే గొంతుకలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఓటమి భయంతో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉంటే, కాంగ్రెస్ పార్టీలో ఎన్నికలకు ముందు వణుకు మొదలైందని అన్నారు. కమలం శ్రేణులు సంఘటితంగా పనిచేసే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కౌన్సిల్ లో బీజేపీ ఎమ్మెల్సి ఒకరే ఉన్నారని ఈ సారీ పోటీలో ఉన్న ముగ్గురిని గెలిపించి నలుగురిని చేయాలనీ కోరారు. అదేవిదంగా కౌన్సిల్ లో కాంగ్రెస్ పార్టీ ని ప్రశ్నించే గొంతును గెలిపించాలని అధ్యాపకులను, విద్యావేత్తలను కోరారు. కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గం బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో ఘనంగా 30వ వనభోజన కార్యక్రమం

- **పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్**
- **రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్,**
- **మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 10:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 30వ వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, బాల్కొండ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈ చంద్రశేఖర్ పాల్గొని వనభోజన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పద్మశాలి కుల బంధువులు అందరూ ఐక్యమత్యంతో ఉంటూ జహీరాబాద్ పట్టణంలో అనేక రకాల స్వయం అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడమే కాకుండా రాజకీయంగా ప్రతిసారి పురపాలక సంఘం ఎన్నికలలో ముగ్గురు నలుగురు కౌన్సలర్ లు జహీరాబాద్ పురపాలక సంఘంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారని అందుకు నాకు చాలా ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్నారు. అదేవిధంగా పద్మశాలీలు రాజకీయ ఎదుగుదల కోసం నేను ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణ పద్మశాలీలు మంచి ప్రతిభ శాలిలని, అదేవిధంగా ప్రతి కార్యక్రమాన్ని ఐక్యతతో నిర్వహిస్తు ఇతర కులాలకు ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు. కార్యక్రమం నిర్వహించిన చోట గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పద్మశాలి భవనం నిధుల కొరతతో అసంపూర్తిగా ఉన్నందున దానిని సంపూర్ణంగా తీర్చిదిద్ది పద్మశాలి కుల బంధువులకు అందించుటకు నా నిధుల నుండి రూపాయలు ఐదు లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సూచనల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీల సంఖ్య మేరకు టికెట్లు కేటాయించుటకు నా వంతు సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు. అందుకు సంతోషం వ్యక్తం చేసిన జహీరాబాద్ పట్టణ పద్మశాలీలు తెలంగాణ రాష్ట్రం మిల్లన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ పద్మశాలీలు మంచి సౌమ్యులు మృదు సభవులు అనేక రంగాలలో ప్రతిభ కనబరుస్తారు ప్రతిభవంతులుగా ఉంటారు. అదేవిధంగా జహీరాబాద్ పట్టణ పద్మశాలీలు విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో ఎదుగుదలకు నా వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని తెలిపినారు. అదేవిధంగా ఈ ప్రాంగణంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఏమైనా నిధుల కొరత ఉన్నట్లయితే గౌరవ మంత్రి గారు మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక నిధులు సాధించి పద్మశాలి నూతన భవనంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ప్రతి సంవత్సరం పద్మశాలి కుల బంధువులందరూ ఐక్యమత్యంతో ఉంటూ ఇలాంటి వనభోజనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి నన్ను ఆహ్వానించినందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, కార్యవర్గ సభ్యులు కర్దాస్ మనోహర్, గడ్డం నాందేవ్, మాజీ కౌన్సిలర్ పి. రాములు నేత, పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్,, న్యాయవాదులు కర్దాస్ పవన్, డాక్టర్ ఒగ్గు విటల్, కనికుంట్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## చిరాగ్‌పల్లి గ్రామంలో పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ

- **భూమి పూజ నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం.ఉజ్వల్‌రెడ్డి**

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 10:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం చిరాగ్‌పల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్



సిద్ధం.ఉజ్వల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం పాఠశాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ మండలం మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా??సిద్ధం.ఉజ్వల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలతో పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్. సుభాష్, చిరాగ్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాడగి గ్రామ సర్పంచ్ ప్రతినిధి అర్షద్ జమా పటేల్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఆయా మండలాల అధ్యక్షులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో న్యాయం జరగడం లేదని ఆవేదన

- **అక్కడే ఆత్మహత్యకు యత్నించిన మహిళ**

**రంగారెడ్డి,ఫిబ్రవరి10( వెలుతురు):**
కోర్టులో తనకు న్యాయం జరగడం లేదని ఆరోపిస్తూ రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం కోర్టు ఆవరణలో సోమవారం ఓ మహిళ డిజిల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. యాచారం మండలం, మంతన్‌గౌరెల్లి అనుబంధ గ్రామం కేస్లీ తండాకు చెందిన జర్కుల చంద్రియ కు 30 సంవత్సరాల క్రితం కమలాభాయితో వివాహం జరిగింది. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి జీవనం సాఫీగానే కొనసాగుతున్న తరుణంలో గత కొన్నాళ్ళుగా ఆస్తి గొడవలు జరుగుతున్నాయి. అంతలోనే నగరంలో ఉపాధి చేసుకుంటూ ఇంటికి వచ్చి పోతుండేవాడు చంద్రియ. కొన్నాళ్ళ క్రితం అతనికి పద్మ అనే మహిళతో పరిచయం ఏర్పడి మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే రెండవ వివాహం చేసుకున్నాడు. దీంతో మొదటి భార్యకు, చంద్రియకు మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. మొదటి భార్య 1.30 గుంటల భూమిలో వాటా కావాలని కోర్టులో భర్తపై కేసు వేసింది. అంతకు ముందే రెండవ భార్య పద్మతో కలిసి 0.20 గుంటల భూమిని అమ్మేశాడు. మరో ఎకరా భూమిని కూడా అమ్మేందుకు చంద్రియ ప్లాన్ చేస్తున్నాడు. కోర్టులో కేసు ఉండగా భూమిని ఎలా అమ్ముకుంటారని తెలిసి న్యాయవాది కేసు నిర్వీర్యం చేస్తున్నారని మొదటి భార్య వాపోయింది. న్యాయం చేయాలని లాయర్లను బతిమాలింది. అయినా ఫలితం లేదని భావించి సోమవారం కోర్టు ముందు డిజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో పోలీసులు ఆమె నుంచి డీజిల్ బాటిల్‌ను లాగేసుకొని నివారించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించి ఆమెకు కౌన్సెలింగ్ యిచ్చి మరొకసారి కోర్టుకు తీసుకువచ్చారు. న్యాయం స్థానంలోనే చట్టపరంగా కొట్లాడాలని ఆమెకు సూచించారు. ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని సిఐ జగదీష్ తెలిపారు.

## బిజెపి సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ లక్ష్యంతో పనిచేస్తుంది

- **కాంగ్రెస్ బీసీ హిందూ, బీసీ ముస్లింల పేరిట విడగొట్టే మత రాజకీయాలు చేస్తుంది..**
- **కాంగ్రెస్ మైనార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం...**
- **బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్..**



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 10:**
బిజెపి మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్కా విశ్వాస్ , సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ నినాదం, లక్ష్యంతో పనిచేస్తుందని, కాంగ్రెస్ మాత్రం బీసీ హిందు, బీసీ ముస్లిం ల పేరిట విడగొట్టే మత రాజకీయాలు చేస్తుందని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మండిపడ్డారు. సోమవారం కరీంనగర్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మొదటి నుండి మత రాజకీయాలపై ఆధారపడిందని, అందుకే మైనార్టీలను ఓటు బ్యాంకుగా మలుచుకోవడానికి అనేక రాజకీయాలు చేసిందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు, నేడు కులగనన పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హిందూ బీసీ, ముస్లిం బీసీ లు పనికిమాలిన రాజకీయ అడుగుల్లో భాగమేనన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అనే కొత్త పదాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు తీసుకువచ్చి హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు. బీసీల్లో ఎన్నో ఉపకులాలు ఉన్నాయని , ముస్లింలలో ఎన్నో ఉపకులాలు ఉన్నాయని , ఎవరి అర్హతలను బట్టి వారు బీసీ జాబితాలో ఉంటారన్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఈ విషయంలో దురుద్దేశంఉందని ,అందుకేహిందూ బిసి, ముస్లిం బీసీ అని మతాల మధ్య చిచ్చు పెట్టే పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యల ను తప్పుపడుతూ కరీంనగర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులుచేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ మైనార్టీ నాయకులు అంధకారంలో ఉన్నారని , మైనార్టీల కోసం కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని, కనీసం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మైనార్టీ లకు ఏ లాంటి ప్రాధాన్యత లేదని కనీసం మైనార్టీ మంత్రి కూడా లేడని విమర్శించారు. మతాలను, కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేసే అలవాటు కాంగ్రెస్కే ఉందని , బిజెపి స్టేట్ ఫార్వర్డ్ గా ఉంటుందని , అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం హిందూ , ముస్లిం లని వేర్వేరు రాజకీయాలు ఏ క్కడ చేయలేదని, కనీసం పథకాలు కూడా పెట్టలేదని , అందర్నీ సమాన దృష్టితో చూస్తూ ప్రభుత్వ పథకాలను అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, జిల్లా అధ్యక్షుడు సమీపరివేజ్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ సమ్యుల్లా అహ్మద్, సయ్యద్ షహీదాద్, మొహమ్మద్ తాజ్, సిద్ధిక్ షదాబ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొంరయ్య

- **భారీ ర్యాలీ... తరలివచ్చిన ఉపాధ్యాయులు....**
- **ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతా ....**
- **బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య**

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 10:**
ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానని, కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి మల్క కొంరయ్య అన్నారు. సోమవారం రోజున కరీంనగర్ పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు.అనంతరం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు.గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు . ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటి, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్ సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బి ఆర్ఎస్ , కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏనాదు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది లేదు, శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందున జరగబోయే ఎన్నికల్లోబిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అవకాశం కల్పించాలని కోరారు.. అనంతరం మాజీ శాసనసభ్యులు , టీచర్స్ ఎమ్మెల్సీ కోఆర్డినేటర్, ఎస్వీఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు జరగబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్యకు అవకాశం ఇవ్వాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు అనంతరావు, ప్రధాన కార్యదర్శి సురేష్, నాయకులు పోలి సత్యనారాయణ నరేంద్ర రావు కృష్ణవేణి , ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.



## 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10**

10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి ఎ.పురుషోత్తం నాయక్ తో కలిసి బి.సి. సంక్షేమ వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న సంక్షేమాధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పాఠ్యాంశాల సిలబస్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నూతన మెను ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు గల ఆహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, ఎ.ఓ. తిరుమల, సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా సాగిన స్వదేశీ మేళా 5 కె రన్...



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 10:**

కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 11 నుండి 16వ తారీకు వరకు నిర్వహించ తలపెట్టిన స్వదేశీ మేళా ప్రోగ్రాం విజయవంతం చేయాలని, పర్యావరణ పరిరక్షణకై సోమవారం రోజున పట్టణంలో నిర్వహించిన 5 కె రన్ దిగ్విజయంగా కొనసాగింది. ఇట్టి ర్యాలీ ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ , కోర్టు సర్కిల్ , ఐబి చౌరస్తా, గీత భవన్ , ప్రతిమ మల్టీప్లెక్స్ , కలెక్టరేట్ నుండి అంబేద్కర్ స్టేడియం వరకు కొనసాగింది. సుమారుగా 1400 మంది ఇట్టి ర్యాలీలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన పిటిసి ప్రిన్సిపల్, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ సుంకరి మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి చేపట్టిన మహత్తర కార్యక్రమం స్వదేశీ మేళాను సక్సెస్ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. స్వదేశీ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి కంపెనీలు కూడా ఇక్కడ స్టాళ్లు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసినప్పుడే దేశం మరింత ఆర్థిక అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు , ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి. కిషన్ జి, స్వదేశీ మేళా బాధ్యులు చెలిమెడ రాజేశ్వరరావు, స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సిఏ ముక్క హరీష్ బాబు, మాధవరావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

- భారీగా నామినేషన్ల దాఖలు
- నేడు నామినేషన్ల పరిశీలన

**కరీంనగర్,ఫిబ్రవరి10( వెలుతురు):**

నేకరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్లు వెల్లువెత్తాయి. ఇప్పటి వరకు 60కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. సోమవారం సాయంత్రంతో నామినేషన్ల దాఖల గడువు ముగిసింది. ఈ ఎన్నికల్లో దాఖలైన నామినేషన్లను మంగళవారం పరిశీలించనున్నారు. అయితే ఈ నామినేషన్లు ఉప సంహరించుకోనే గడువు 13వ తేదీతో ముగియనుంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియను మార్చి 8వ తేదీలోగా పూర్తి చేస్తారు. తెలుగు రాష్టాల్లో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ దాఖలు గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – మెదక్ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ, నల్లగొండ – ఖమ్మం – వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీకీ ఇప్పటి వరకు మొత్తం 85 నామినేషన్లు దాఖలైనాయి. ఇక వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటి వరకు 17 మంది 23 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. పీఆర్‌టీయూ బలపర్చిన అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డితోపాటు బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, టీజేఏసీ అభ్యర్థిగా హర్షవర్ధన్ రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ నామినేషన్‌ను వేశారు. అయితే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్‌ఎస్ పార్టీ దూరంగా ఉండడం గమనార్హం. తెలుగు రాష్టాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ రెండు రాష్టాల్లో మూడు, మూడు చొప్పున మొత్తం 6 ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది మార్చి 29వ తేదీన ఈ ఆరు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నిలకు అనివార్యమైనాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థులు ముమ్మరం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ పదవులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ ప్రత్యేక శిబిరాలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10**

మంచిర్యాల జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేసేందుకు జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జైపూర్, నస్పూర్, మంచిర్యాల, హాజీపూర్ మండలాల వారికి ఈ నెల 17వ తేదీన మంచిర్యాల పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి, భీమారం మండలాల వారికి ఈ నెల 18వ తేదీన చెన్నూర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, మందమర్రి రూరల్ / అర్బన్ ప్రాంతాల వారికి ఈ నెల 19వ తేదీన బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల-రైతు వేదిక, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల వారికి ఈ నెల 20వ తేదీన లక్షెట్టిపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, బదిరులకు (మూగ, చెవిటి) శ్రవణ యంత్రాలు, అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్ పొందేందుకు 80 శాతం వైకల్యం, ఇతర సహాయ ఉపకరణాలకు 40 శాతం / ఆపైన తప్పనిసరిగా ఉండాలని, యు.డి.ఐ.డి. కార్డు / కార్డు నమోదు రశీదు నకలు ప్రతి, సదరం వైద్య ధృవపత్రము / జిల్లా మెడికల్ బోర్డు / అప్పిలేట్ మెడికల్ బోర్డు జారీ చేసిన వైద్య ధృవీకరణ పత్రము నకలు ప్రతి, ఆధార్ కార్డు, కార్డు నకలు ప్రతి, సంబంధిత తహశిల్దార్చే పొందిన ఆదాయ ధృవపత్రము (గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల 50 వేల రూపాయలకు మించి ఉండరాదు), దరఖాస్తుదారుని వయస్సు 16 సం?ల కంటే తక్కువ ఉండరాదు, ఒక్కొక్క దరఖాస్తుకు 2 చొప్పున వైకల్యం కనపడే విధంగా ఉన్న ఫొటోలు జత చేయాలని తెలిపారు. నిర్ణీత తేదీలలో ఉదయం 9 గం॥ల నుండి సాయంత్రం 5 గం.. వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్యాంప్ కు హాజరయ్యే వారు తప్పనిసరిగా సదరం ధృవపత్రంతో పాటు యు.డి.ఐ.డి. కార్డు ఉండాలని, లేని వారు ఆన్లైన్లో https://www.swavlambancard.gov.in/ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసిన రశీదు తీసుకొని రావాలని తెలిపారు. గత 3 సం॥ల కాలంలో శాఖ ద్వారా ఏ రకమైన సహాయ ఉపకరణాలు పొందిన యెడల వారికి ప్రాధాన్యత కల్పించడం జరుగదని తెలిపారు. ఇతర వివరాలకు 6300556075, 8688531109 నంబర్లలో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

- రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10**

మంచిర్యాల జిల్లాలోని క్యాతన్పల్లి మున్సిపల్ పరిధిలో ఈ నెల 14 నుండి 16వ తేదీ వరకు జరుగనున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఘనంగా నిర్వహించాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో బెల్లంపల్లి ఎ.సి.పి. ఎ.రవికుమార్, మందమర్రి తహశిల్దార్ సతీష్ కుమార్, క్యాతన్పల్లి మున్సిపల్ కమీషనర్ రాజు, మందమర్రి సి.ఐ. కె. శశిధర్రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, ఆదివాసీ సంఘ నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులతో జాతర నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ ఈ నెల 14 నుండ 16వ తేదీ వరకు జరుగనున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, త్రాగునీరు, రోడ్ల మరమ్మత్తు చర్యలు నిర్వహించాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేయాలని, అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనతో పాటు మున్సిపల్ శాఖ సమన్వయంతో పార్కింగ్ నిర్వహణ చేయాలని తెలిపారు. వైద్య -ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించాలని, అత్యవసర వైద్య సేవల నిమిత్తం అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, అటవీ ప్రాంతం అయినందున యాంటీ వెనం ఇంజక్షన్ను అందుబాటులో ఉంచాలని, సి.పి.ఆర్. బృందం ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణపై పోలీసు శాఖ అధికారులు పర్యవేక్షించాలని, ప్రముఖుల సందర్శనకు అనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆదివాసీ సంఘాల నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరిస్తూ జాతర ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగే విధంగా సహకరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి

- ప్రభుత్వ ఉద్యోగులు తప్ప కూలీలతో పాటు అందరు అర్హులే
- తెల్ల రేషన్ కార్డు తప్పని సరి.
- ఏడాదికి రూ 22 మాత్రమే.
- 5 సంవత్సరాలు ఒకేసారి చెల్లించాలి, కేవలం 110/-రూ. మాత్రమే.
- అవగాహన పెంచుకుందాం. అందరికీ చేరేలా చేయండి

1) 18 నుండి 55 సంవత్సరాలు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులు
2) ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన, ఇతరులైన ఇందులో చేరవచ్చు.
3) రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ జత చేయాలి.
4) బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి. ప్రయోజనాలు
5) పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1,30,000/-రూ. ఇన్సూరెన్స్
6. అలాగే ప్రమాద వశాత్తు మరణం వల్ల రూ. 6,00000/-
7) ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా 30,000/- రూ,,
8) ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు రూ.30,000/- చొప్పున వచ్చే అవకాశం ఉంది.
9) 1 సంవత్సరం పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు, అదే 100% ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది.

- ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/- రూ. చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు చెల్లించనక్కర్లేదు. అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి 22/-రూ.. అన్నమాట
- వెంటనే మీరు, మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువు లందరిని చేర్పించండి.
- ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి.



కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారిని(లేబర్ ఆఫీసర్) MPDO/MRO గార్లను సంప్రదించండి.
చివరగా ఒక్క మాట
ఈ పథకంలోకి చాలా మంది..... కార్మికులు మాత్రమే చేరవచ్చని అనుకుంటారు.
అది కానే కాదు. తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే...
మీ అందరికీ విన్నపము జోక్స్, కార్టూన్లు పంపే బదులు ఈ సమాచారం పంపితే జనం అందరూ తెలుసుకుంటారు.
మీకు ఎన్ని గ్రూప్స్ ఉన్నాయె వాటన్నిటికీ సెండ్ చేయండి (or) ఈ సమాచారం ని కనీసం 3 సమూహాలకు పంపించండి. ఎందుకంటే చాలా మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు.
50 నుండి 60 సం లోపు చనిపోతున్నారు.



**శ్రీమతి కడారి కల్పన ఐల్లయ్య యాదవ్**
అధ్యక్షురాలు బిజెపి చౌటుప్పల్ పట్టణం, మునుగోడు నియోజకవర్గం

## బండ్లగూడ ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

- ఫిర్యాదులతో స్పందించి హైడ్రా చర్యలు

**రంగారెడ్డి,ఫిబ్రవరి10( వెలుతురు):**

రంగారెడ్డిలోని బండ్లగూడలో మునిసిపల్ అధికారులు ఫుట్‌పాత్ ఆక్రమణలపై కొరడా ఝుళిపించారు. ఫుట్ పాత్‌పై వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పాదచారులు నడిచే ఫుట్ పాత్ ను ఆక్రమించుకొని వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేశారు వ్యాపారస్తులు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ అదేశాల మేరకు బండ్లగూడ జాగీర్ మునిసిపల్ అధికారులు రంగంలోకి దిగారు. గత కొన్ని సంవత్సరాలుగా ఫుట్ పాత్ కబ్జా చేసి వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఫుట్ పాత్ కబ్జా చేయడంతో రోడ్డు పై నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డుపైనే వాహనాలు




పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి రావడంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై అడ్డంగా వాహనాలు నిలపడంతో తరుచూ భారీ గా ట్రాఫిక్ జామ్ అయ్యేది. ఫుట్ పాత్ కబ్జా చేయడంతో పాదచారుల పైకి వాహనాలు దూసుకొని వెళ్లిన ఘటనలు ఉన్నాయి. రోడ్డు ప్రమాదం లో పలువురు మృతి చెందిన ఘటనలూ ఉన్నాయి. దీని పై సీరియస్ అయిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. అక్రమంగా వెలసిన నిర్మాణాలను జేసీబీ సహాయంతో కూల్చివేతలు చేపట్టారు.

# పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ ట్వీట్

- ధన్యవాదాలు తెలిపిన పవన్‌కల్యాణ్




**అమరావతి,ఫిబ్రవరి10( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతున్నారు. అయితే పవన్ త్వరగా కోలుకోవాలని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ సోషల్ మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అయితే దీనిపై స్పందిస్తూ పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్‌కు పవన్ కల్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "మీరు నాపై చూపిన సానుభూతి, విషెస్, మీ మాటలు నాకు అపారమైన శక్తినిచ్చాయి" అని పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కాగా ఇటీవల పవన్ కల్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నారు. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం పవన్ విశ్రాంతి తీసుకుంటున్నారు. కొన్ని రోజుల క్రితం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశానికి కూడా పవన్ కల్యాణ్ హాజరు కాలేదని సమాచారం. పవన్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు.

# అర్చకులు రంగరాజన్‌పై దాడి ఎంతో కలిచివేసింది - పవన్ కల్యాణ్



**అమరావతి,ఫిబ్రవరి10( వెలుతురు):**
చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా– ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు. ఈ మేరకు రంగరాజన్‌కు భరోసా ఇవ్వాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

# కల్తీ నెయ్యిపై దూకుడు పెంచిన సీట్‌బృందం

- మరో కొందరి అరెస్టుకు రంగం సిద్ధం



**అమరావతి,ఫిబ్రవరి10( వెలుతురు):**
తిరుమల లడ్డు తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో సిట్ బృందం దూకుడు పెంచింది. మరికొందరు కీలక వ్యక్తుల ప్రమేయంపై సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ ఆరా తీస్తోంది. గత రాత్రి అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను తమ కస్టడీకి ఇవ్వాలని తిరుపతి కోర్ట్‌లో సిట్ టీం పిటిషన్లు దాఖలు చేసింది. బోలె బాబా డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డెయిరీ సీఈఓ అపూర్వ విజయకాంత్ చావ్లా, ఏఆర్ డెయిరీ ఎండీరాజు రాజశేఖరన్‌లను సిట్ అరెస్ట్ చేసింది. ఈ నలుగురిని 10 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ కోరింది. తదనంతర దర్యాప్తులో ఎటువంటి ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి అనే అంశంపై సీట్ బృందం సమావేశమైంది. దర్యాప్తులో కీలక ఆధారాలు లభించడంతో త్వరలో మరిన్ని అరెస్ట్‌లు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీబీఐ బాస్ అనుమతి తీసుకున్న వెంటనే రేపో మాపో మరికొంతమంది కీలక వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ ఇప్పించడం వెనుక ఉన్న వ్యక్తులు సమాచారాన్ని సిట్ బృందం తెలుసుకుంది. టీటీడీ గత పాలకవర్గంలోని కీలక వ్యక్తులు ఒకరిద్దరు ఏఆర్ డెయిరీ పేరు సిఫార్సు చేశారని సీట్‌కు కీలక సమాచారం అందింది.

# అసెంబ్లీకి ముందే ఎమ్మెల్యేలకు శిక్షణ

- కొత్తగా ఎన్నికైన వారి కోసం అవగాహన
- శిక్షణ కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా రాక
- అసెంబ్లీ రూల్స్ గురించి జగన్ తెలుసుకుంటే మంచిది
- ఢిల్లీలో మీడియాకు వివరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని.. వాటికి హాజరు కావాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని ఎపి స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుతో కలిసి స్పీకర్ అయ్యన్నపాత్రుడు విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలీపై ఈ సందర్భంగా స్పందించారు. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని తాము నిర్ణయించామన్నారు. అయితే ఈ లోపే ఎమ్మెల్యేలకు విజయవాడలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 174 మందిలో 84 మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై... అసెంబ్లీలో అడుగు పెట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారందరికీ చట్ట సభల్లో ఎలా వ్యవహరించాలనే అంశంపై శిక్షణ ఇస్తే బావుంటుందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు తాము వివరించామని చెప్పారు. వీటిని రెండు రోజుల పాటు.. అంటే ఫిబ్రవరి 22, 23వ తేదీల్లో నిర్వహిస్తామన్నారు. వీటికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుని ఆహ్వానించామని వారు వెల్లడించారు. అసెంబ్లీకి హాజరుకావాలంటూ తాను స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఆయనకు సూచించానని చెప్పారు. కానీ ఆయన అసెంబ్లీకి రాకుండా.. తన ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడుతోన్నారన్నారు. అంతేకాదు.. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడికి ప్రసంగించడానికి ఎంత సమయం ఇస్తున్నారో.. తనకు అంత సమయం ఇవ్వాలని వైఎస్ జగన్ అంటున్నారని ఇదేమి విచిత్రమంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యంగ్యంగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 61 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్నారు. ఏడాదికి కనీసం..75 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని తాము భావిస్తున్నామన్నారు. అప్పుడే శాసన సభ్యులు.. అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే తాము తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో.. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్.. హైదరాబాద్ నగర శివారులోని గండిపేట వద్ద 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించారని ఈ సందర్భంగా స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు గుర్తు చేసుకున్నారు. మరోవైపు.. గత అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు విచక్షణ రహితంగా మాట్లాడారు. అంతేకాదు వివిధ సభలు, సమావేశాల్లో సైతం వారు పరుష పదాలను తరచూ వినియోగించేవారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై.. శాసన సభ, శాసన మండలిలో అడుగు పెట్టేవారు.. ఎంత హుందాగా ఉండాలి, ప్రజా సమస్యలపై సభలో ఏ విధంగా స్పందించాలి తదితర అంశాలను ఈ శిక్షణ తరగతుల్లో వివరించనున్నారు. జగన్ అసెంబ్లీకి రాకుండా ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే.. ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైకాపా నేతలు అనడం వింతగా ఉందని అయ్యన్నపాత్రుడు అన్నారు. భారతదేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా? చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు ఇచ్చినంత సమయమే తనకూ కావాలని జగన్ అడుగుతున్నారన్న ఆయన.. ఏ రూల్ ప్రకారం ఇవ్వాలి? ఎందుకు ఇవ్వాలని నిలదీశారు. 'జగన్ ప్రతిపక్ష నేత కాదు. ఆ హోదాకు తగిన సంఖ్యా బలం వైకాపాకు లేదనేది జగమెరిగిన సత్యం. కానీ, అది జగన్‌కు తెలియకపోవడమే బాధాకరం. చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలి. చట్టాలు, నిబంధనలు మార్చి జగన్‌కు సమయం ఇవ్వలేం కదా!' అని చురకలంటించారు. 'అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చు. ఫలానా కారణం వల్ల సభకు రాలేకపోతున్నానని స్పీకర్‌కు లేఖ ఇవ్వాల్సి ఉంటుంది. సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుంది. వైకాపాలో మిగతా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం జగన్ ఇవ్వాలి. వారి వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకొనే అవకాశం కల్పించాలి. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్, వైకాపా ఎమ్మెల్యేలను కోరుతున్నా. అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదు' అని స్పష్టం చేశారు. ఇక గత ఎన్నికల్లో వైసీపీలో కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే విజయం సాధించారు. అయితే తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్..స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. ఎమ్మెల్యేల సంఖ్య బలం లేకుంటే.. ఆ హోదా కేటాయించడం కుదరదని స్పష్టం చేశారు.ఈనేపథ్యంలో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఏపీ హైకోర్టును వైఎస్ జగన్ ఆశ్రయించారు. ఇటువంటి పరిస్థితుల్లో వైఎస్ జగన్‌తోపాటు మిగిలిన 10 మంది ఆ పార్టీ ఎమ్మెల్యేలు.. ఈ శిక్షణ తరగతులకు హాజరవుతారా? లేదా అనేది మరికొద్ది రోజుల్లో స్పష్టమయ్యే అవకాశముంది.

# బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టించిన కాంగ్రెస్

- బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే
- అప్పటివరకు మా పోరాటం ఆగదు: కవిత



**జగిత్యాల,ఫిబ్రవరి10( వెలుతురు):**
ఐఫోన్‌కు చైనా ఫోన్‌కు ఎంత తేడా ఉందో.. కేసీఆర్, రేవంత్‌కు అంతే తేడా ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది.. కానీ సరిగ్గా పనిచేయదన్నారు. మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని బూరడి కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదని అంటూ ప్రశ్నించారు. జగిత్యాలలో కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తూతూమంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం పెట్టారని.. స్వయంగా ముఖ్యమంత్రి ఎందుకు సమావేశమవ్వడం లేదు ? ప్రశ్నించారు. బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమేనన్నారు. బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని.. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదరన్నారు. మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలని.. తప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలని.. 52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారని..కానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోందన్నారు. బీసీల సంఖ్యను తక్కువ చూపించడం శోచనీయమన్నారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంట్‌ను తప్పదోవ పట్టించారని.. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదు ? అంటూ నిలదీశారు. 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని.. ఎండిపోయిన పోలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారన్నారు. ఎండిన పంటపొలాలను చూస్తుంటే కన్నీళ్లు వచ్చే పరిస్థితి కేసీఆర్‌పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని.. రైతులను నీళ్లించే తెలివి లేదంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆడపిల్లలు స్కూటీలు ఇస్తామన్నారని.. మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుందన్నారు. రేవంత్ రెడ్డి తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని.. తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. అర్హులకు వెంటనే ఇండ్లు ఇవ్వాల్సిందేనన్నారు. రేషన్ కార్డులను ఎందుకు జారీ చేయడం లేదు ? మండిపడ్డారు. రుణ మాఫీ ఎక్కడా కూడా సంపూర్ణంగా కాలేదని.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారన్నారు. అయినా కూడా మనోధైర్యంతో కార్యకర్తలు చెక్కుచెదరలేదని.. ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందన్నారు.

# మరోమారు ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

- రాజేంద్రనగర్‌లో రెండు హోటళ్లలో అపరిశుభ్రత
- కాలం చెల్లిన పదార్థాలతో వంటకాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి10( వెలుతురు):**
వివిధ రకాల వంటకాలకు బ్రాండ్ అయిన హైదరాబాద్‌లో రోజు రోజుకు ఆహార కల్తీ ఘటనలు పెరిగిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట ఫుడ్ కల్తీ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. బిర్యానీలో బల్లి.. సాంబార్‌లో బొద్దింక వంటి వార్తలు నిత్యం వినిపిస్తున్నాయి. ధనార్జనే లక్ష్యంగా కొందరు హోటళ్ల నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కుళ్లిన కూరగాయలు.. ఎకాలంచెల్లిన పదార్థాలతో వంటలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో బయట ఫుడ్ తినాలంటేనే నగరవాసులు జంకే పరిస్థితి తలెత్తింది. ఆహార కల్తీ ఘటనలు రోజు రోజుకు పెరిగిపోతుండటం తో ఫుడ్ సేఫ్టీ అధికారులు దూకుడు పెంచారు.



నగరంలో నిత్యం ఏదో ఒక చోట తనిఖీలు చేయడంతో పాటు.. కస్టమర్ల నుంచి ఫిర్యాదు వచ్చిన వెంటనే అక్కడి వెళ్లి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం హైదరాబాద్ సిటీలోని పలు ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేశారు. రాజేంద్ర నగర్‌లోని ది ఫోర్ట్, డెలిష్ బై హోమ్స్ కిచెన్ రెస్టారెంట్?లో అధికారులు చెక్ చేశారు. తనిఖీల్లో భాగంగా.. రెండు హోటల్స్ ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని అధికారులు గుర్తించారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు.. కుళ్లిపోయిన కూరగాయలు వాడుతున్నట్లు గుర్తించి హోటల్ నిర్వాహకులపై అధికారులు మండిపడ్డారు. ఏకంగా కిచెన్‌లో బొద్దింకలు తిరుగుతుండటంతో చూసిన అధికారులు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెస్టారెంట్లో గడువు ముగిసిన ఫుడ్ ఇన్గ్రిడియంట్స్ వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో రెస్టారెంట్ నిర్వాహకులకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నోటీసులిచ్చారు. ఇకపై ఇలాంటి మళ్లీ పునరావృతం అయితే సీరియస్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. ఫుడ్ కల్తీ చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడొద్దని వార్నింగ్ ఇచ్చారు ఫుడ్ సేఫ్టీ అధికారులు.



# శ్రీవారి సేవలో చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

**తిరుమల,ఫిబ్రవరి10( వెలుతురు):**
ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సోమవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపం వద్ద ఆయనకు పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డీఎల్వో శ్రీ వరప్రసాదరావు, డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, పేష్కార్ శ్రీ రామకఅష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ అర్చకులపై దాడి చేయడం దారుణం

- ఆలయాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి : కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి10( వెలుతురు):**
ఆలయ అర్చకులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటీఆర్ అన్నారు. సోమవారం ఉదయం అర్చకుడు రంగరాజన్‌ను కేటీఆర్ కలిసి పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చిలుకూరు బాలాజీ ఆలయంలో రంగరాజన్ కుటుంబం సేవ చేస్తోందన్నారు. రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నామని.. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా మారాయన్నారు. ఈ దాడికి పాల్పడ్డ వాళ్ళు ఏ ముసుగులో ఉన్నా.. ఏ జెండా పట్టుకున్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చూసుకోవాలన్నారు. అవసరమైతే చిలుకూరి బాలాజీ టెంపుల్ వద్ద భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. రంగరాజన్‌ను అవమానించడం అంటే దేవుని అవమానించడమే అని అన్నారు. రంగరాజన్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. మరోవైపు రంగరాజన్‌పై దాడి ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రంగరాజన్‌పై దాడి ఘటనలో 17 మంది ఆచూకీని గుర్తించారు పోలీసులు. మొత్తం దాడి చేసిన వ్యక్తులు 22 మంది కాగా.. వారిలో 17 మందిని పోలీసులు కనుగొన్నారు. తెలంగాణకు చెందిన ఏడుగురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పదిమందిని గుర్తించారు. ఈ ఘటనలో వీర రాఘవ రెడ్డిని ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అలాగే వీర రాఘవరెడ్డి అనుచరులు ఐదు మందిని సోమవారం మొయినాబాద్ పోలీసులు.. అరెస్ట్ చేశారు. అలాగే పరారీలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# పాతబస్తీలో అగ్ని ప్రమాదాలు

- సుమారుగా 30 షాపులు దగ్ధం..
- 20 ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలు ఆర్పించిన సిబ్బంది

**హైదరాబాద్,ఫిబ్రవరి10( వెలుతురు):**
అగ్ని ప్రమాదాలతో నగరవాసులను కంటిమీద కునుకు లేకుండాపోతోంది. ఎప్పుడు ఎటువైపు నుంచి అగ్నిప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. తాజాగా పాతబస్తీ చార్మినార్ సమీపంలో దివాన్‌దేవిడిలో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగో అంతస్తులో ఉన్న బట్టల షాప్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వరుసగా ఉన్న పలు షాపులకు మంటలు వ్యాపించి ఆస్తి నష్టం వాటిల్లిందని వ్యాపారులు తెలిపారు. సుమారు 30కి పైగా బట్టల షాపులకు మంటలు అంటుకున్నాయి... 20 ఫైర్ ఇంజన్లు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. రంజాన్ పండుగా దగ్గర పడుతుండడంతో బట్టల షాపు యజమానులు కొత్త స్టాకును తెచ్చిపెట్టారు... అగ్ని ప్రమాదంలో భారీగా నష్టం జరగడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఆస్థి నష్టం భారీగానే జరిగినట్టు ప్రాథమిక అంచనా వేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదము జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పోలీసులతో బేరసారాలకు దిగిన మస్తాన్ సాయి

- విచారణలో కొత్తకొత్త విషయాలు వెలుగులోకి

**హైదరాబాద్,ఫిబ్రవరి10( వెలుతురు):**



నగ్న వీడియోల కేసులో లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మస్తాన్ సాయిని అరెస్ట్ చేసిన పోలీసులు జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు. అలాగే మస్తాన్ సాయి ఎఫ్ఐఆర్‌లో కూడా కీలక విషయాలు వెల్లడించారు పోలీసులు. నగ్న వీడియోలే కాకుండా డ్రగ్స్ పార్టీలు కూడా చేసుకున్నట్లు బయటపడింది. వారాంతరాల్లో మస్తాన్ సాయి ఇంట్లో జరిగే డ్రగ్స్ పార్టీలకు యువతీయువకులు పాల్గొన్న వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో డ్రగ్స్ బయటపడటంతో నార్కోటిక్ పోలీసులు కూడా రంగంలోకి దిగారు. ఇక తాజాగా మస్తాన్ సాయి లావణ్య కేసులో మరో ఆడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. మస్తాన్ సాయి, అతడి తండ్రి మాట్లాడిన ఆడియో బయటపడింది. వీరు ఏకంగా పోలీసులతోనే బేరసారాలు ఆడినట్లు ఆడియోలు స్పష్టంగా వినిపిస్తోంది. మస్తాన్ సాయిపై లావణ్య పెట్టిన కేసులో పోలీసులతో బేరసారాలకు దిగారు వీరు. గతంలో ఏపీలోని గుంటూరు జిల్లా పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో మస్తాన్ సాయిపై లావణ్య కేసు పెట్టింది. ఈ క్రమంలో ఈ కేసును తమకు అనుకూలంగా మార్చుకునేందుకు పోలీసులతో బేరసారాలు ఆడినట్లు తెలుస్తోంది. ఛార్జ్‌షీట్ వేసే సమయంలో తమకు అనుకూలంగా రాస్తే డబ్బులు ఇస్తామని మస్తాన్ సాయి, అతడి తండ్రి పోలీసులకు తెలిపారు. పోలీసులకు డబ్బులు ఎరవేసి మరీ తనకు అనుకూలంగా కేసును మార్చుకున్నాడు మస్తాన్ సాయి. లావణ్య ఇచ్చిన ఫిర్యాదు ఉన్నది ఉన్నట్లుగా కాకుండా మనకు అనుకూలంగా ఛార్జ్‌షీట్ ఉండాలని తండ్రితో మస్తాన్ సాయి మాట్లాడిన ఆడియో ఇప్పుడు సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది. గతంలో మస్తాన్ సాయి సోదరి వద్దకు లావణ్య వెళ్లింది. ఈ క్రమంలో ఆమె వీడియోలు తీశాడు మస్తాన్ సాయి. దీనిపై ప్రశ్నించగా లావణ్యపై విచక్షణారహితంగా దాడి చేశాడు.. అంతేకాకుండా లైంగిక దాడికి కూడా పాల్పడినట్లు అప్పట్లో పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది లావణ్య. ఈ కేసుకు సంబంధించి లావణ్య ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కాకుండా తమకు అనుకూలంగా ఛార్జ్‌షీట్ వేసే విధంగా పోలీసులతో మస్తాన్ సాయి, తండ్రి బేరసారాలు ఆడినట్లు తెలుస్తోంది. పోలీసులు కూడా మస్తాన్ సాయికి వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు నగ్నవీడియోలు, డ్రగ్స్ కేసుకు సంబంధించి సోమవారం మస్తాన్ సాయిని పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉంది.

# ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా ఎందుకు

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన బీఆర్ఎస్, బీజేపీ
- టీపీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్,ఫిబ్రవరి10( వెలుతురు):**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు చేతులు కలిపాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫాం హౌస్‌కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో కేసీఆర్ సేద తీరుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని అన్నారు. సోమవారం గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్- బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి



మద్దతిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా వస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్ – కవిత – హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని విమర్శలు చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.


# స్వర్ణాంధ్ర విజన్-2047 లో భాగస్వాములు కావాలి

**(మొదటి పేజీ తరువాయి..)**
బ్యాంకులు సహకరించాలన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణల్లో దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి పిఎం సూర్యఘర్ పథకం కింద ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యంఎస్ఎల్ బిసి సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సీఎం అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కువ వృద్ధి సాధించే అవకాశం ఉందని...దీనికి బ్యాంకుల నుంచి తగిన మద్దతు కావాలని సిఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని...దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందని అన్నారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికర్చల్ సాగు వస్తుందని...దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు హార్టికల్చర్ రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు బ్యాంకులు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని....డైరీ రంగాన్ని పోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసేపరిస్థితి వస్తోందని....దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రొడక్ట్ ఫర్ ఫెక్షన్ పైనా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని.....పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు.ప్రకృతి సేద్యం గేం ఛేంజర్‌బ్యాంకులు అంటే రుణాలు మాత్రమే కాదు....సాగులో కొత్త విధానాలను ప్రోత్సహించేలా పనిచేయాలని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకృతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదురాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు.దర్యాప్తు సంస్థలకు సహకరించండిగత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని...వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని..దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేస్తోందని...ఈ విచారణకు బ్యాంకు నుంచి కొంత సమాచారం కూడా అవసరం అవుతుందన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలో బ్యాంకులు దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇచ్చి సహకరించాలని సిఎం సూచించారు. ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సౌర విద్యుత్‌కేంద్ర పథకాలను అందిపుచ్చుకుని ప్రజలకు మేలు చేయాలనే సంకల్పానికి బ్యాంకులు మద్దతుగా ఉండాలని సిఎం అన్నారు. పిఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నామన్నారు. '2 కిలో వాట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తాం. ఈ కార్యక్రమం అమలు ద్వారా అనూహ్య ఫలితాలు వస్తాయి. ప్రజలకు ఉపయోగపడే ఈ పథకం అమల్లో బ్యాంకులు కూడా భాగస్వామ్యం అవ్వాలి. ఈ పథకం ద్వారా ఉచితంగా తమ అవసరాలకు విద్యుత్ పొందడమే కాకుండా...తమ ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే విద్యుత్‌తో ప్రజలు ఆదాయం పొందే అవకాశం ఉంది' అని సిఎం అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రానున్నాయని...వాటికి బ్యాంకులు రుణాలు ఇచ్చి సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ సీఈఓ మనిమేఖలై, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు. ???వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.... ఏపీ అభివృద్ధిలో వ్యవసాయ, అనుబంధ రంగాలు గ్రోత్ ఇంజన్‌లుగా ఉన్నాయి. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 20 శాతం వృద్ధి సాధించాలని సీయం నిర్దేశిరచారు. గత ఏడాదితో పోలిస్తే కౌలు రైతులకు రుణాలు అందించడంలో పరిస్థితి మెరుగ్గా ఉంది. డ్రోన్ల వినియోగానికి బ్యాంకులు రైతులకు సహకారాన్ని అందించాలి. కౌలు రైతులకు సంబంధించి కొంతభూమిలో యజమానికి రుణం ఇచ్చినందున మిగతా భూమికి కౌలు రైతులకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకులు నిరాకరిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి. కౌలు రైతులకు కూడా రుణాలు ఇవ్వాలని కోరుతున్నా.' అని అన్నారు. ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర ఎంతో కీలకమైంది. పేద ప్రజల సంక్షేమానికి మరింత తోడ్పాటును అందించాలి. రాష్ట్ర పునర్నిర్మాణానికి బ్యాంకులు సహకరించాలని కోరుతున్నా. రైతులకు డ్రోన్లు అందించే కార్యక్రమానికి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ప్రజలక్కు ÷నాన్షియల్ లిటరసీపై పూర్తి అవగాహన కల్పించేందుకు బ్యాంకులు కృషి చేయాలి. హెల్, వెల్త్, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో భాగస్వాములు కావాలి' అని బ్యాంకర్లను కోరారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఒక కుటుంబం ఒక ఆంటప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకులు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ఎంఎస్ఎంఇ రంగంలో రుణాల కల్పనకు నూతన విధానాన్ని బ్యాంకులు అనుసరించాలి. ఔత్సాహికులకు తగిన తోడ్పాటును అందించాలని కోరుతున్నా. స్వయం సహాక బృందాలకు పీఎంఈజీపీ కింద తగిన రుణాలు అందించాలి' అని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ.... వ్యవసాయ రుణాల మంజూరులో ప్రగతి మెరుగ్గా ఉందని, ఎంఎస్ఎంఇ, స్వయం సహాయక రంగాలకు మరింత పెద్దఎత్తున రుణాలు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జి రంగాల్లో బ్యాంకులు మరింత సహకారాన్ని అందించాలని, ముఖ్యంగా పియం సూర్యఘర్ పథకానికి తగిన తోడ్పాటునిందించాలని కోరారు. రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వీటి ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు.యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఈఓ, ఎండి ఎ.మణిమేఖలై స్వాగతోపన్యాసం చేస్తూ.... ఏపీలో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఐటి, పారిశ్రామిక రంగాల్లో తగిన అభివృద్ధి కనబడుతోందని, ఇటీవల ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో 2024-25 బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళిక అమలుకు సంబంధించి గత డిశంబరు నెలాఖరు నాటికి రూ.5.40 లక్షల కోట్ల రుణాలందించాలని లక్ష్యం కాగా రూ.5.34 లక్షల కోట్ల రుణాలిచ్చి 99 శాతం లక్ష్యాన్ని సాధించినట్టు తెలిపారు. వ్యవసాయ రంగంలో రూ2.64 లక్షల కోట్ల రుణాలు లక్ష్యం కాగా రూ.2.37 లక్షల కోట్లు, ప్రాధాన్య రంగంలో రూ.3.37 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.3.26 లక్షల కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఇ రంగంలో రూ.87 వేల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.79, 905 కోట్లు, ప్రాధాన్యేతర రంగంలో రూ.1.65 లక్షల కోట్లు రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.2.08వేల కోట్లు విడదుల చేసినట్లు తెలిపారు. జాతీయ ఎస్సి కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌బాబు మాట్లాడుతూ... బలహీన వర్గాలకు రుణాలు అందించేందుకు మరింత తోడ్పాటును అందించాలని, ముఖ్యంగా ఎంఎస్ఎంఇ, విద్యా రుణాల్లో తోడ్పాటును మెరుగుపర్చాలని కోరారు. ముద్రా, స్టాండ్ అఫ్ ఇండియా వంటి వాటిలో లక్ష్యాలకు అనుగుణంగా రుణాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్బీఐ ఆర్డీఎ బషీర్ మట్లాడుతూ... డిజిటల్ పేమెంట్స్, సైబర్ సెక్యూరిటీపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈసమావేశంలో నాబార్డు సిజియం ఎంఆర్ గోపాల్, బ్యాకుల రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్లు,వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా ఎల్డీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఐడీ అధికారుల ఎదుట గైర్హాజరైన రాంగోపాల్ వర్మ

- సినిమా ప్రమోషనల్ వల్ల రాలేకపోతున్నానని వివరణ

**అమరావతి,ఫిబ్రవరి10( వెలుతురు ):**
గుంటూరు సీఐడీ అధికారుల ఎదుట విచారణకు డైరెక్టర్ రాంగోపాల్ వర్మ గైర్హాజరయ్యారు. సోమవారం విచారణకు రావాల్సిందిగా ఆర్జీవీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. అయితే తాను సినిమా ప్రమోషన్‌లో ఉన్నందున విచారణకు రాలేనని నిన్ననే సీఐడీకి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం ఆర్జీవీ తరపున అతని న్యాయవాది నాని బాబు గుంటూరు సీఐడీ కార్యాలయానికి వచ్చారు. ఎనిమిది వారాల పాటు విచారణకు హాజరుకాలేరని.. ఎనిమిది వారాల పాటు సమయం ఇవ్వాలని లిఖిత పూర్వకంగా సీఐడీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. అయితే ఈ నోటీసులపై సీఐడీ అధికారులు ఎలా స్పందిస్తారనే ఆసక్తి నెలకొంది. కమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాపై సీఐడీకి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. తమ మనోభావాలు దెబ్బతినేలా సినిమా ఉందని ఆర్జీవీపై ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఆర్జీవీ విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు సీఐడీ కూడా ఆర్జీవీని విచారించాలని నిర్ణయించింది. అయితే సీఐడీ విచారణకు దర్శకుడు గైర్హాజరవడంతో తదుపరి కార్యచరణ ఎలా ఉండబోతుంది అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. సోమవారం సీఐడీ అధికారులు విచారణ కోసం డైరెక్టర్ రాంగోపాల్ వర్మను గుంటూరు సీఐడీ కార్యాలయానికి రమ్మన్నారని.. విచారణ హాజరుకావడానికి కొంత టైం అడిగామమని న్యాయవాది నానిబాబు తెలిపారు. దానికి సంబంధించిన వినతి పత్రాన్ని అధికారులకు అందించామన్నారు. సీఐడీ విచారణకు హాజరుకావడానికి రాంగోపాల్ వర్మ 8 వారాలు టైం అడిగారని ఆర్జీవీ అడ్వకేట్ నానిబాబు వెల్లడించారు. కాగా.. ఇటీవల ఒంగోలు సీఐ ముందు ఆర్జీవీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై గత ఏడాది నవంబర్ 10న వర్మపై మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నవంబర్ 19, 25 తేదీల్లో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన



విచారణకు హాజరుకాలేదు. పోలీస్ విచారణకు హాజరుకాకుండా కొద్ది రోజులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందారు ఆర్జీవీ. ఈనెల 4న విచారణకు రావాలని పోలీసులు మరోసారి నోటీసులు ఇవ్వగా.. ఈనెల 7న విచారణకు హాజరయ్యారు రాంగోపాల్ వర్మ. దాదాపు 12 గంటల పాటు ఆర్జీవీ విచారణ కొనసాగింది.

## ఎసిబికి చిక్కిన పంచాయితీరాజ్ ఎఇ రమేశ్

**వరంగల్,ఫిబ్రవరి10( వెలుతురు):**
ఇంటి నిర్మణా అనుమతి కోసం లంచం తీసుకుంటూ పంచాయతీరాజ్ శాఖలో ఏఈగా పనిచేస్తున్న రమేష్ ఎసిబికి చిక్కాడు. సంగెం మండలం, కుంటపల్లి గ్రామానికి చెందిన సవిత అనే మహిళ ఇంటి నిర్మాణం కోసం అనుమతి కోరగా పంచాయతీరాజ్ శాఖలో ఏఈగా పనిచేస్తున్న రమేష్ అందుకు రూ.80 వేలు డిమాండ్ చేశాడు. అయితే, డబ్బులు ఇవ్వడం ఇష్టం లేని బాధితురాలి భర్త ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు హనుమకొండ సుబేదారిలో ప్రయివేట్ ఆఫీస్‌లో రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా పంచాయతీరాజ్ ఏఈ రమేష్, అతని అసిస్టెంట్ సారయ్యను ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇదిలావుండగా, మూడు రోజుల క్రితం ఉమ్మడి వరంగల్ జిల్లా డిటిసి శ్రీనివాస్ అవినీతి పాల్పడి కోట్ల రూపాయల విలువైన ఆస్తులు కూడబెట్టారనే అభియోగం మేరకు ఎసిబి అధికారులు దాడులు నిర్వహించి అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. ఈ సంఘటన మరువక ముందే మరో అవినీతి తిమింగలం పంచాయతీరాజ్ ఏఈ ఎసిబి అధికారులకు పట్టుబడడం విశేషం.

# నా భర్తతో పెళ్లి మాత్రమే అయింది

## - సాక్షి అగర్వాల్

నటి సాక్షి అగర్వాల్ జనవరి 2, 2025న తన చిరకాల స్నేహితుడు నవనీత్‌ను వివాహం చేసుకున్నారు.వీరి వివాహం గోవాలో జరిగింది.పెళ్లి తర్వాత కూడా సాక్షి అగర్వాల్ సినిమాల్లో నటిస్తున్నారు.సాక్షి అగర్వాల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వైవాహిక జీవితంపై షాకింగ్ కామెంట్స్ చేశారు.సినిమా షూటింగ్‌ల్లో బిజీగా ఉండటం వల్ల ఇంకా వైవాహిక జీవితం ప్రారంభించలేదని సాక్షి చెప్పుకొచ్చింది. పెళ్లి మాత్రమే అయిందని, సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉండటం వల్ల వైవాహిక జీవితానికి టైమ్ కేటాయించలేదని ఈ భామ తెలిపింది. అయితే వాలెంటైన్స్ డే కోసం తమిళనాడు అంతా ట్రిప్ ప్లాన్ చేసుకున్నామని,ఆ తర్వాత యూరప్‌లో హనీమూన్‌కి వెళ్లాలని అనుకుంటున్నామని సాక్షి అగర్వాల్ చెప్పుకొచ్చింది.



# నవంబర్ నుంచి దేవం-2 షూటింగ్ ప్రారంభం

ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ దండయాత్ర చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, 'దేవర పార్ట్–2' స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రీన్ ప్లే, కీలక సన్నివేశాలను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో గత కొన్ని వారాలుగా వర్క్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇంకా అధికారిక అప్‌డేట్ రానప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్‌అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తాజాగా 'వార్–2' షూటింగ్ పూర్తిచేసుకున్న ఎన్టీఆర్, ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో చేసే సినిమాపై దృష్టి పెట్టారు.



# టైం వస్తేగానీ ఏదీ తెలియదు


## - కరీనాకపూర్

తాజాగా నటి కరీనా ఇన్‌స్టా వేదికగా కపూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'జీవితంలో మనం అనుకునే సిద్ధాంతాలు, ఊహలు ఏవీ నిజాలు కావు. ఇతరుల కంటే మనమే గొప్ప తెలివైనవాళ్లం అనుకుంటాం. సందర్భం వచ్చినపుడు జీవితం మన మెడలు వంచి గుణపాఠాలు చెబుతుంది" అని బాలీవుడ్ నటి కరీనా కపూర్ తన ఇన్‌స్టాగ్రాం స్టోరీలో హార్ట్ ఈమోజీతో పోస్టు చేశారు. తన భర్త సైఫ్‌అలీఖాన్‌పై  ఇటీవల ఓ ఆగంతుకుడు కత్తితో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె పెట్టిన ఈ పోస్టులో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. "ఈ పెళ్లిళ్లు, విడాకులు, ఆందోళనలు, పిల్లలు పుట్టడం, ఆత్మీయుల మరణాలు, పిల్లల పెంపకం.. ఇవన్నీ మనదాకా వస్తేనే పూర్తిగా అర్థమవుతాయి. గత నెల 16న సైఫ్‌పై దాడి జరిగిన రోజు లైఫ్ అంటే ఏంటో తెలిసింది. మా కుటుంబానికి ఎంతో సవాలుతో కూడిన రోజు అది. ఏమి జరిగిందో ఇప్పటికీ మాకు పూర్తిగా అర్థం కావడం లేదు. ఈ కష్ట సమయంలో కనికరం లేని ఊహాగానాలు, కథనాలకు దూరంగా ఉండాలని మీడియాకు, ఫొటోగ్రాఫర్లకు మనవి చేస్తున్నా" ఆమె వ్యాఖ్యానించారు.



# నాన్న.. నువ్వ చనిపోతా..?

## దాడి ఘటనను గుర్తుచేసుకున్న సైఫ్ అలీఖాన్




బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్  ఓ దుండగుడి దాడిలో గాయపడిన విషయం తెలిసిందే. ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఇంటికి చేరుకున్న ఆయన ప్రస్తుతం ఇంట్లో విశాంత్రి తీసుకుంటున్నారు. దాడి తర్వాత మొదటిసారి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఆరోజు తన కుమారుడు తైమూర్‌మాటలను గుర్తుచేసుకున్నారు. కత్తితో పొడిచి నట్లు మొదట తెలియలేదని, ఏదో చిన్న గాయం అనుకున్నానని చెప్పారు. వీపు భాగంలో నొప్పి రావడంతో కత్తితో దాడి దాడి జరిగిందని గుర్తించినట్లు చెప్పారు. "దాడి జరిగిన కాసేపటికి నాకు వీపులో విపరీతమైన నొప్పి కలిగింది. అప్పుడు గమనిస్తే కత్తితో దాడి చేసినట్లు తెలిసింది. అది చూసి కరీనా చాలా కంగారు పడింది. అందరికీ ఫోన్లు చేసింది. ఎవరూ ఫోన్ తీయలేదు. ఒకరినొకరం చూసుకున్నాం. నేను బాగానే ఉన్నాను.. నాకేం కాదని ఆమెకు ధైర్యం చెప్పాను. తైమూరు నా దగ్గరకు వచ్చి 'నాన్నా.. నువ్వు చనిపోతావా?' అని అడిగాడు. అలా ఏం జరగదన్నాను" అని సైఫ్ అన్నారు.  సైఫ్‌ను ఆసుపత్రిలో చేర్చినప్పుడు అతడితో పాటు తైమూర్ కూడా ఆసుపత్రికి వచ్చినట్లు లీలావతి వైద్యులు విడుదల చేసిన నివేదికలో ఉంది.

# అభిమానం వేరే.. వ్యక్తిగతం వేరు : చిరంజీవి



విశ్వక్ సేన్ నటించిన 'లైలా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన చిరంజీవి పుష్ప–2పై కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై చిరంజీవి మాట్లాడుతూ..అభిమానం వేరు, వ్యక్తిగతం వేరు. ఓ వ్యక్తి మన మనిషి కాదని, దూరం పెట్టడం సరి కాదని చిరంజీవి వ్యాఖ్యానించారు.ఇండస్ట్రీలో హీరోలంతా ఒకటే అని, ఇండస్ట్రీలో అందరూ ఒకటే అని మేసేజ్‌ని ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మన ఇమేజ్, ఫ్యాన్ బేస్ పెరగాలంటే మనం చేసే సినిమా ఇస్తుంది తప్ప.. మనల్ని మనం దూరం చేసుకోవడం కాదంటూ హీరోలకు హితవు పలికారాయన. అలాగే 'పుష్ప 2' సినిమా పెద్ద హిట్ అయ్యింది. దానికి నేను గర్విస్తానని. ఇండస్ట్రీలో ఒక సినిమా బాగా ఆడింది అంటే ప్రతి ఒక్కరూ హర్షించాలని చిరంజీవి కోరారు.ఓ సినిమా హిట్ అయితే టే ఎంతో మంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని చిరంజీవి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం చిరంజీవి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

# చైతన్యను చూస్తుంటే గర్వంగా ఉంది

## - నాగార్జున



తండేల్ మూవీ హిట్ కావడంపై అక్కినేని నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించారు. నాగ చైతన్యను చూస్తుంటే తండ్రిగా గర్వంగా ఉందని ఆయన ఆ పోస్టులో రాసుకొచ్చారు. తండేల్ సినిమా విజయం సాధించడంపై చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. సాయి పల్లవిని డామినేట్ చేసిన ఏకైక హీరో ఈ మేరకు ఆ పోస్టులో.. ఈ సినిమా కోసం నువ్వు సవాళ్లు ఎదుర్కోవడం, నటుడిగా పరిధులు దాటడం చూశాను. తండేల్ సినిమా మాత్రమే కాదు, నీ ప్యాషన్, కష్టానికి నిదర్శనం అని నాగ చైతన్యను మెచ్చుకున్నారు. అక్కినేని అభిమానులు అంతా కుటుంబ సభ్యుల్లాగా ఎప్పుడూ మా వెన్నంటే ఉన్నారని తెలిపారు. ఫ్యాన్స్ ప్రేమకు, సపోర్టుకు ధన్యవాదాలు అని చెప్పారు. అలానే సాయి పల్లవిపై కూడా ప్రశంసలు కురిపించారు. దేవిశ్రీ ప్రసాద్ నువ్వు రాకింగ్. రైజింగ్ స్టార్ డైరెక్టర్ చందూ మొండేటి, 'తండేల్' టీమ్‌కు, నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసుకు కృతజ్ఞతలు అని ఆయన పేర్కొన్నారు. ప్రస్థుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ఈ సినిమాలో సాయి పల్లవి, నాగ చైతన్య ఇద్దరూ పోటీపడి మరీ నటించారని అంటున్నారు. సినిమా అంతా ఒక ఎత్తు అయితే, చివరి 20 నిమిషాల సినిమాను దర్శకుడు మరో లెవెల్‌కు తీసుకువెళ్లారని చెబుతున్నారు. క్లైమాక్స్‌లో నాగ చైతన్య నటన అందర్నీ కత్తిపడేసిందని కితాబు ఇస్తున్నారు. చందు మొండేటి డైరెక్షన్, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం నెక్స్ట్ లెవెల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# జైల్‌లోనే హాయిగా నిద్రపోయా

## - సల్మాన్‌ఖాన్

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన మేనల్లుడు అర్హాన్ ఖాన్ తో కలిసి దంబ్ బిర్యానీ ఓ పోడ్ కాస్ట్ లో సల్మాన్ ఖాన్ పాల్గొన్నారు. ఇందులో సల్మాన్ తన జైలు జీవితం, వ్యక్తిగత జీవితం, వృత్తి జీవితంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నేను సాధారణంగా రోజుకు 2 గంటలు నిద్రపోతా. ఎప్పుడో నెలకోసారి 7గంటలు నిద్రపోతా. షూటింగ్స్ టైమ్ లో ఐదు నిమిషాలు బ్రేక్ దొరికినా కుర్చీలోనే నిద్రపోతాను. సినిమా షూటింగ్స్ , ఖాళీగా ఉన్నప్పుడు చాలాసేపు నిద్రపోతా. జైలులో ఉన్నప్పుడు హాయిగా కావాల్సినంత సమయం నిద్రపోయా. జైలులో నాకు చేయడానికి పని లేదు. అందుకే నిద్రపోయోవాడ్ని " అని సల్మాన్ ఖాన్ చెప్పుకొచ్చారు. "చాలా మంది తాము అలసిపోయాం అని నిద్రపోతారు. కానీ మీరు ఎంత అలసిపోయినా ఎప్పుడూ నిద్రపోవద్దు. ఏదైనా పని చేయడం ప్రారంభించండి. అప్పుడు నిద్ర దానంతట అదే వస్తుంది." అని సల్మాన్ ఖాన్ వివరించారు.



# షాపింగ్ మాల్ నుంచి సినిమాల్లోకి వచ్చాను: పులి సీత

పులి సీత... అనే పేరు ఇప్పుడు పాప్యులర్. ఆమె గ్లామర్ కీ... నెల్లూరు మాటతీరుకి చాలామంది అభిమానులు ఉన్నారు. ముక్కుసూటిగా... కుండబద్దలు కొట్టినట్టుగా మాట్లాడే ఆమె తీరును ఇష్టపడేవారు ఎక్కువగా ఉంటారు. పెద్దగా చదువుకోకపోయినా అటు రాజకీయాలపై... ఇటు సినిమాపై ఆమెకి మంచి అవగాహన ఉంది. సోషల్ మీడియా ద్వారా ఆమె మరింత పాప్యులర్ అయింది. అలాంటి ఆమె తాజాగా సుమన్ టీవీతో మాట్లాడారు.  "మాది నెల్లూరు... నేను పుట్టి పెరిగింది అక్కడే. అలాంటిది నేను నెల్లూరు యాసను కాపీ కొట్టానని అంటున్నారు... అదే నాకు నచ్చడం లేదు. హైదరాబాదులో నేను ఒక షాపింగ్ మాల్ లో సేల్స్ గాళ్ గా పనిచేస్తూ ఉండేదానిని. అక్కడికి వచ్చిన ఒక డైరెక్టర్ నన్ను చూశాడు. 'సినిమాల్లో నటించాలనే ఉద్దేశం ఉందా?' అని అడిగాడు. యాక్టింగ్ అంటే ఇంట్రెస్ట్ ఉందిగానీ... ఎవరిని కలవాలో తెలియదని చెప్పాను. అతను నాకు బోయపాటి సినిమాను గురించి చెప్పి, వెళ్లి కలవమని చెప్పాడు" అని అన్నారు.  "సినిమా ఆఫీసుకి వెళ్లి బోయపాటిని కలిశాను. ఆయనకి ఒక డైలాగ్ చెప్పమని అడిగారు... నేను చెప్పాను. ఆ సినిమాలో నన్ను తీసుకున్నారు. రోజుకి 4,500 ఇచ్చారు... మంచి భోజనం పెట్టారు. ఇదేదో బాగుందని చెప్పి... ఇక్కడే కష్టపడాలని అనుకున్నాను. అప్పటి నుంచి సినిమాలు ఎక్కువగా చూస్తూ ఇంకా ఎక్కువగా నేర్చుకోవడం మొదలుపెట్టాను. ఈ తొమ్మిదేళ్లలో 20కి పైగా సినిమాలు చేశాను" అని చెప్పారు.

# ఢిల్లీలో ఓటమికి ఆప్, కాంగ్రెస్‌లదే బాధ్యత

- ఉద్ధవ్ఠాక్రే శివసేన నేత సంజయ్ రౌత్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10( వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయాన్ని మూట కట్టుకుంది. 27 ఏళ్ల తర్వాత కాషాయ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇక సుదీర్ఘ అనుభవం కలిగిన కాంగ్రెస్ అయితే ఘోరంగా చతికిలపడింది. ముచ్చటగా మూడోసారి కాంగ్రెస్ జీరో సీట్లు సాధించింది. తాజాగా ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి ఆప్, కాంగ్రెస్ బాధ్యత వహించాలని సూచించారు. మనమంతా ఇండియా కూటమిలో భాగస్వాములం.. కాంగ్రెస్ సీనియర్ భాగస్వామి.. అందరినీ కలుపుకుని తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌కు ఉందని హితవు పలికారు. అలాగే ఆప్ కూడా బాధ్యత ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో కలిసి పోటీ చేసుంటే.. ఫలితాలు భిన్నంగా ఉండేవని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే దీనిపై చర్చ జరగాల్సి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఆప్-కాంగ్రెస్ కలిసి పోటీ చేసుంటే.. బీజేపీ గెలిచేది కాదు అన్నారు. ఇప్పుడు ఓటమికి ఆప్, కాంగ్రెస్ రెండూ కూడా బాధ్యత వహించాల్సిందేనని పేర్కొన్నారు. అయినా ఇండియా కూటమిలో ఎవరికీ అహం ఉండకూడదన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పెద్దన్న పాత్ర పోషించాలని సంజయ్ రౌత్ హితవు పలికారు. గత శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల య్యాయి. ఈ ఫలితాల్లో బీజేపీ అధికారం చేజిక్కించుకుంది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఇక ఆప్‌లో కేజ్రీవాల్, మనీష్ సిసోడియా లాంటి రాజకీయ ఉద్దండులంతా ఓడిపోయారు. మాజీ ముఖ్యమంత్రి అతిషి మాత్రమే కల్కాజీ నియోజకవర్గం నుంచి స్వల్ప మెజార్టీతో గ్టటెక్కారు. లిక్కర్ స్కామ్, శేష్ మహల్ అంశం ఆప్‌ను ఘోరంగా దెబ్బకొట్టింది. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. బీజేపీకి 48, ఆప్‌కి 22 సీట్లు వచ్చాయి.

# కుంభమేళాలా భారీగా భక్తుల తాకిడి

- కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు
- ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వే స్టేషన్ మూసివేత




**ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి10( వెలుతురు):**
కుంభమేళాలో భక్తుల తాకిడి కొనసాగుతోంది. కోట్లమంది భక్తులు ప్రయాగ్‌రాజ్ కు పోటెత్తుతుండడంతో వందల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో విపరీతమైన ట్రాఫిక్ వల్ల స్థానిక ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శు క్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాకు వెళ్లే వారి సంఖ్య భారీగా పెరిగింది. జనసమూహం ఎంతగా ఉందంటే నగరమంతా ట్రాఫిక్‌తో ఇబ్బంది పడుతుంది. అటువంటి పరిస్థితిలో, ప్రయాగ్‌రాజ్‌లోని సంగం రైల్వే స్టేషన్ కూడా భారీ జనసమూహం కారణంగా మూసివేసినట్లు వార్తలు వచ్చాయి. దీనికి సంబంధించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ నుంచి ప్రకటన వెలువడింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభమేళా సందర్భంగా 8 స్టేషన్లలో రైల్వే పనులు క్రమపద్ధతిలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. దీనికోసం రాష్ట్ర పరిపాలన, న్యాయమైన పరిపాలనతో సహకారం, సమన్వయంతో పని జరుగుతోంది. ఆదివారం ప్రయాగ్‌రాజ్ జంక్షన్ నుండి 330 రైళ్లు బయలుదేరాయని ఆయన చెప్పారు. ఎక్కడా సమస్య లేదు. ఎవరైనా పుకార్లు వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తే, వాటిని పట్టించుకోవద్దని తెలిపారు. మహా కుంభమేళాకు ఊహించని రీతిలో భారీగా భక్తులు తరలివస్తున్నారు. కనీసం కాలు తీసి కాలు వేయలేనంతగా భక్తులు వస్తున్నారు. ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలివచ్చారు. దీంతో వారణాసి, కన్పూర్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. ఇక ఆదివారం సెలవు దినం కావడంతో ఊహించని విధంగా భక్తులు తరలి రావడంతో రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిపోయింది. ఇలా దాదాపు 300 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో భక్తులకు నరకం కనిపిస్తోంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాకుంభం ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 44 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

- సమయం కోరిన అసెంబ్లీ సెక్రటరీ లాయర్
- మరోమారు 18కి వాయిదా వేసిన సుప్రీం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10( వెలుతురు):**
భారాస ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ఇవాళ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్ నుంచి సమాచారం కోసం మరింత సమయం కావాలని రోహత్గీ కోర్టును కోరారు. స్పీకర్‌తో చర్చించి వివరాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని.. ఇంకెంత గడువు కావాలని ధర్మాసనం ప్రశ్నించింది. ముకుల్ రోహత్గీ విజ్ఞప్తితో పిటిషన్‌పై తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఈ పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ పక్రియను ఫ్రస్టేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా..మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని రోహిత్గి కోరారు. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు, ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించేలా ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలతో ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణకు వేచి చూడాల్సి ఉంది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి ఈరోజు సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది.ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని... వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు వాదనలు వినిపించారు బీఆర్ఎస్ తరపు న్యాయవాది. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.

# బందీలకు హమాస్ చిత్రహింసలు

- నెలల తరబడి ఆహారం లేకుండా చేశారు
- ఇదంతా చూస్తుంటే సమనం నశిస్తోందన్న ట్రంప్



**వాషింగ్టన్,ఫిబ్రవరి10( వెలుతురు):**
హమాస్, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం అమలుచూస్తుంటే సహనం నశిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. బందీలను హోలోకాస్ట్ బాధితులతో పోల్చారు. హమాస్ విడుదల చేస్తున్న ఇజ్రాయెలీ బందీలను చూస్తుంటే మనసు చలించిపోతుందని అన్నారు. బందీలు నెలలతరబడి ఆహారం లేకుండా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నట్లు కనిపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇవన్నీ చూస్తూ తాము ఎంతకాలం సహనంతో ఉంటామో తెలియట్లేదని పేర్కొన్నారు. హమాస్‌లో 491 రోజులు బందీలుగా ఉండి తాజాగా విడుదలైన ముగ్గురు ఇజ్రాయెలీలు ఎల్ షరాబీ(52), ఒహాద్ బెన్ అమి (56), ఓర్ లెవీలు పూర్తిగా బలహీనంగా కనిపించడంతో వారి కుటుంబ సభ్యులు, ప్రజలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. బందీలుగా మారకముందు, తరువాత వారికి సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వాటిపై ట్రంప్ స్పందిస్తూ గాజాను స్వాధీనం చేసుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. తమ ఆధ్వర్యంలో దానిని పునర్ నిర్మించే బాధ్యత ఇతరులకు అప్పగిస్తామన్నారు. అయితే అంతిమంగా గాజాను తాము స్వాధీనం చేసుకోవాలనుకుంటు న్నామన్నారు. హమాస్ తిరిగి బలపడకుండా చూసుకోవాల్సిన బాధ్యత యూఎస్‌పైనే ఉందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయం లేదు కనుకే పాలస్తీనియన్లు శిథిలమైన గాజాలోకి రావాలనుకుంటున్నారని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే దీని కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. బందీల పరిస్థితిపై తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ.. వారి బలహీనమైన, చిక్కిపోయిన శరీరాలను చూసి తాను దిగ్భ్రాం÷-రతికి గురయ్యానని అన్నారు. వారి పరిస్థితి తనను ఎంతగానో కలచివేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. గాజా కాల్పుల విరమణ అనంతరం ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య బందీల మార్పిడి కొనసాగుతోంది. ఒప్పందం తొలిదశలో భాగంగా హమాస్ 33 మంది బందీలను, ఇజ్రాయెల్ దాదాపు 1,800కు పైగా పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టనుంది. గాజాను స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ మండిపడ్డారు. గాజాను పూర్తిగా ఖాళీ చేయించి.. దానిని 'రివేరా ఆఫ్ మిడిల్ ఈస్ట్'గా మార్చాలని ట్రంప్ కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఒక ప్రాంతంలోని ప్రజలను ఇతర ప్రాంతాలకు వెళ్లిపోమని శాసించడం సరైన చర్య కాదని..అంతర్జాతీయ చట్టాలకు అది విరుద్ధమన్నారు. ఇదంతా ట్రంప్ ఎలా చేయబోతున్నారో వేచి చూస్తామని పేర్కొన్నారు.

# ట్రంప్ సుంకాల కొరడాతో మార్కెట్లో ఒడిదుడుకులు

- మరోమారు పడిపోయిన రూపాయి విలువ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10( వెలుతురు ):**
డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలతలు, స్టీల్, అల్యూమినియంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించడంతో దేశీయ సూచీలు సోమవారం నష్టాలతో మొదలయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 45 పైసలు క్షీణించి 87.88కి పడిపోయింది. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (77, 860)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 450 పాయింట్లకు పైగా కోల్పోయి 77, 396కు పడిపోయింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 134 పాయింట్ల నష్టంతో 23, 425 వద్ద కొనసాగుతోంది. మిగిలిన ఆసియా మార్కెట్లు కూడా నేడు మిశ్రమంగానే కదలాడుతున్నాయి. సెన్సెక్స్‌లో బ్రిటానియా, కమిన్స్, ఎన్‌సీసీ, పేజ్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఆల్కెమ్ ల్యాబ్, వేదాంత, సెయిల్, ఆయిల్ ఇండియా షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 676 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 266 పాయింట్ల నష్టంతో ఉంది. డోనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలను, వాటి కరెన్సీలను ప్రభావితం చేస్తోంది. సోమవారం డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 44 పైసలు తగ్గి చారిత్రాత్మక కనిష్ట స్థాయి 87.9400కి చేరుకుంది. ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కారణంగా ఈ తగ్గుదల సంభవించిందని చెబుతున్నారు. రూపాయి పతనం తర్వాత, భారత స్టాక్ మార్కెట్‌లో కూడా పెద్ద క్షీణత కనిపిస్తోంది. ముఖ్యంగా మెటల్ సెగ్మెంట్ షేర్లు భారీ క్షీణతను చూస్తున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గడం వల్ల సామాన్యుడి జేబుపై ప్రత్యక్ష ప్రభావం పడుతుంది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతి చేసుకున్న వస్తువుల ధర పెరుగుతుంది. దీని కారణంగా దేశంలో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంది. డాలర్ ధర పెరిగితే వస్తువులను దిగుమతి చేసుకోవడానికి మరిన్ని రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. రూపాయి విలువ పతనం వల్ల పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవచ్చు.

రూపాయి బలహీనపడటం వల్ల మొబైల్ ఫోన్లు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, ఏసీలు వంటి ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు పెరగవచ్చు. దీనికి తోడు, దిగుమతి చేసుకున్న ముడి పదార్థాల ధర కారణంగా, ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది, ఇది వినియోగదారులపై ప్రభావం చూపుతుంది. విదేశాలలో చదువుతున్న విద్యార్థులకు, విదేశాలకు ప్రయాణించే విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు, జీవన వ్యయాలు కూడా పెరుగుతాయి.

రూపాయి విలువ పతనం కారణంగా, దిగుమతులపై ఆధారపడిన వ్యాపారాలకు సవాలు పెరుగుతుంది. ఎందుకంటే పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చు లాభాల మార్జిన్‌లపై ఒత్తిడి తెస్తుంది. విదేశీ కరెన్సీలో రుణాలు తీసుకునే కంపెనీలు అధిక తిరిగి చెల్లించే ఖర్చులను చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ఎగుమతి చేసే వ్యాపారాలు, ముఖ్యంగా ఐటీ, ఫార్మా, రత్నాలు, ఆభరణాలు వంటి రంగాలు విదేశాల నుండి డాలర్లలో చెల్లింపులను అందుకుంటాయి కాబట్టి కొంత ప్రయోజనం పొందవచ్చు.

# కుంభమేళా నిర్వహణలో యోగి విఫలం

- సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ విమర్శలు

**లక్నో,ఫిబ్రవరి10( వెలుతురు):**
అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శు క్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈవిషయంపై ఇప్పటికే ప్రతిపక్షాలు అధికార ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. తాజాగా సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ యోగి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంభమేళా నిర్వహణలో యోగి ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ప్రయాగ్‌రాజ్ ప్రజలు ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ప్రతిచోట వాహనాల రద్దీ నెలకొనడంతో భక్తులకు ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఔషధాలు, పెట్రోల్, డీజిల్ వంటివి అందటం లేదన్నారు. దీంతో కోట్లాది మంది ప్రజలకు ఆకలిదప్పులు తప్పట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గంటగంటకు ట్రాఫిక్ రద్దీ పెరగుతుండడంతో భక్తులు ఆహారం, విశ్రాంతి లేక నీరసించిపోతున్నారని పేర్కొన్నారు. ఆదివారం ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో వందల



కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయిన దృశ్యాలను అఖిలేశ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ విఫలమయినప్పుడు ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పిస్తారు. అదేవిధంగా అసమర్థులు చేసే అసత్య ప్రచారాలను నమ్మకుండా కుంభమేళా వైఫల్యాన్ని విశ్లేషించి.. ప్రజలు సమర్థుడైన వ్యక్తికి పరిపాలనా బాధ్యతలు అప్పచెప్పాలి' అని పేర్కొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com